సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 15 జనవరి 2024 : పేజీలు 13

# భవన నిర్మాణ కార్మికులు శ్రమ జీవులు

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** భవన నిర్మాణ కార్మికులు శ్రమ జీవులని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన పట్టణం లోని దువ్వూరు రోడ్డు లో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం, హాల్ నిర్మాణానికి 7 సెంట్ల స్థలం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేద్దాన్నే నమ్ముకొని కష్టపడి పనిచేసే జీవులు భవన నిర్మాణ కార్మికులని, వారు తాము సమావేశాల నిర్వహణకు ఇబ్బందిగా వుందని తనను కలిసి కార్యాలయం నిర్మాణానికి స్థలం అడిగారని, వారు 3 సెంట్ల స్థలం కోరగా తాను 7 సెంట్లు అందించానని, వారి కార్యాలయంతో పాటు చిన్న చిన్న ఫంక్షన్స్ కు ప్రయోజనకరంగా 5 సెంట్ల స్థలం అనుకొని 7 సెంట్లు అందించానని వివరించారు. త్వరిత గతిన నిర్మాణ పనులు మిగతా 2లో

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**-33 లక్షల విలువచేసే 523.65 గ్రాముల బంగారు ఆభరణాలు, 1545 గ్రాముల వెండి మారుతి సుజుకి కారు స్వాధీనం చేసుకున్న పోలీసులు.**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అంతరాష్ట్ర ముఠాకు చెందిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి వారివద్ద నుంచి 33 లక్షల విలువ చేసే 523.65 గ్రాముల బంగారం ఆభరణాల తోపాటు 1545 గ్రాముల వెండిని ఒక కారును స్వాధీన పరుచుకున్నట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టుబడిన దొంగలు కర్ణాటక రాష్ట్రం వర్లకుంటకు చెందిన కృష్ణప్ప , పలమనేరు కు చెందిన తలారి హేమగిరి, మదనపల్లి కు చెందిన ఆవుల ప్రసాద్ లూగా గుర్తించా మన్నా రు.వీరిని రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డు ఏజి గార్డెన్ సమీపంలో అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పరిధిలో 15 చోరీ కేసులు నమోదులో 15 కేసులలో 589.23 గ్రాముల బంగారం, 523.659 గ్రాముల వేండి చోరీ ఉండగా నిందితుల నుంచి 89 శాతం బంగారం, 53 శాతం వెండిని రికవరీ చేశామన్నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మీడియా సమావేశంలో డిఎస్పి మహబూబ్ బాషా రాయచోటి అర్బన్ సి సుధాకర్ రెడ్డి రూరల్ సీఐ తులసీరామ్ ఎస్సైలు పోలీసులు పాల్గొన్నారు.



# కష్టకాలంలో గట్టు ఎక్కేదెలా..?



- రైతుల లోగిళ్లలో కనిపించని సంక్రాంతి
- పకృతి కరుణించక తీవ్ర వర్షాభావం
- పంట సాగు చేయలేని శనగ రైతులు
- తగ్గిపోయిన జొన్న దిగుబడులు..

**రాజుపాళెం మేజర్ న్యూస్:** గత ఏడాది తీవ్ర వర్ష భావం రైతులను కష్టాల్లోకి నెట్టేసింది. రబీలో శనగపంట సాగు చేద్దామనుకున్న రైతాంగానికి తీవ్ర నిరాశ ఎదురైంది. కొన్ని గ్రామాల్లో బిడు పొలాలుగా ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొత్తధాన్యంతో సంక్రాంతి పండు గను ఎంతో వైభవం జరుపుకోవాలని కున్న రైతుల లోగిళ్ళలో ఆ సందడి కనిపించడం లేదు ఈ పండుగను రైతు కుటుంబాలు ఇంటిల్లిపాది బాగా జరుపుకోవాలని అనుకున్న కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. శనగ పంట సాగులో జిల్లాలోనే రాజుపాళెం మండలం రెండో స్థానంలో నిలుస్తుంది. ఆ పంట సాగునే నమ్ముకున్న రైతాంగానికిరబీలో వర్షం తీవ్ర నిరాశ కలిగించింది. సాగునీటి వసతి ఉన్న కొంతమంది రైతులు శనగ పంట సాగు చేసిన అరకొరగా దిగుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకయేడు పంట దిగుబడులు రాకపోతే రైతులు మనుగడ సాగించలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. సాగునీటితో ఎలాగోలా కష్టపడి జొన్న పంట సాగు చేసిన రైతులు పరిస్థితి కూడా దారుణంగా ఉంది. మండలంలో సుమారుగా మూడు వేలఎకరాల్లో పంటసాగు అయింది ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడులు రావాల్సి ఉండగా ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. గత ఏడాది జొన్న ధాన్యానికి రూ 3,500 వేలు ధర పలికింది ప్రస్తుతం మార్కెట్లో క్వింటాల్ ధర రూ2,000 నుంచి 2,300 వేల వరకు పలుకుతోంది. మార్కెట్లో ధరలు పడిపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం హైబ్రిడ్ జొన్న ధాన్యానికి క్వింటాల్ ధరర3,180వేలగా నిర్ణయించింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు లేక సాగునీరు ఆలస్యం కావడంతో చాపాడు కేసి కాలువ పరిధిలో వరి పంట సాగు చేయాలనుకున్న రైతులు జొన్న పంట సాగు చేసుకోవాల్సి వచ్చింది. మిగతా 2లో





వివరాలు 3లో

ప్రభుత్వ అసమర్ధ పాలనతో ప్రజలకు ఇబ్బందులు

సంక్రాంతి పండుగ సంబరాలు



వివరాలు 4లో



అందరి జీవితాలలో కొత్త వెలుగు నింపాలి

## టోర్నమెంట్‌లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం, రాచపల్లి గ్రామంలో ఆదివారం లిగంటా నరహరి చేతులు మీదుగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన వారికి మొదటి బహుమతి 40000వేలు, ఒండవ బహుమతి 30000వేలు, మూడవ బహుమతి 10000వేల రూపాయలను అందించడం జరిగినది. ఈ సందర్భంగా గంటా నరహరి మాట్లాడుతు,యువత దేశానికి వెన్నుముక అని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించ గలరని, యువతకు ఎప్పుడు ఎలాంటి అవసరమైన తాను ముందుంటానని అన్నారు. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువత మీదే వుంది అని అన్నారు .గంటా నరహరి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హరిప్రసాద్‌ను సన్మానించిన అమీర్ బాబు

**కడపబ్యూరో మేజర్ న్యూస్:** తెలుగు ప్రజలు అత్యంత ఉత్సాహంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి జరుపుకునే పండుగ సంక్రాంతి, పండుగ సందర్భంగా కడప ప్రజలందరికీ విందు కార్యక్రమం ఏర్పాటు చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్, ఇందులో పాల్గొన్న కడప నియోజకవర్గ మాజీ టిడిపి ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు, హరి ప్రసాద్ ను సన్మానించి భోగి పండుగ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కడప టిడిపి యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర అలీ, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు పుంగనూరు శాసనసభ్యుడు విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తంబళ్లపల్లి పీలేరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి చింతల రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలతో గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వ పాలనలో అందరూ సంతోషాలతో ఉన్నారని వారు తెలిపారు.

## పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

**రామాపురం, మేజర్ న్యూస్:** మండల కేంద్రములోని తన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలు అందరూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని అన్నారు, ప్రజలందరు సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని. పసిడి పంటలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి అని, ఈభోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని ఆయన ఆకాంక్షించారు.



## తెరచుకోని బాత్రూంలు ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

### -నిత్యం రద్దీగా ఉండే రాయచోటి బస్టాండు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా నిర్మించిన బస్టాండ్ ఆవరణంలో ఉన్న బాత్రూము లు ఆదివారం తెరచుకొక పోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాయచోటిలో నిత్యం రద్దిగా ఉండే బస్టాండ్ కావడం తో మల మూత్ర విసర్జన చేసుకునేందుకు బాత్రూంలు మూత పడడంతో చాలా ఇబ్బందులు పడినట్లు ప్రయాణికులు పేర్కొన్నారు. ఈ ఆవరణంలో ఎక్కువగా బెంగళూరు చిత్తూరు విజయవాడ కర్నూల్ తదితర ప్రాంతాలకు ఎక్కువగా వెళ్లే ప్రయాణికులు ఉండడంతో వారు పలు ఆరోపణలు చేశారు. బస్టాండ్ నిర్మించి కొన్ని నెలలు అయినప్పటికీ నిర్వహణ లోపం ఏంటి అంటూ ఆరోపించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి బస్టాండ్ నిర్మించి నిర్వహణ లోపం ఉంటే ఎలా అని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మూత పడ్డ బాత్రుంలను తెరిపించాలని లేనట్లయితే పండుగ సెలవులకు వచ్చినవారు తిరిగి ప్రయాణం చేసుకొని వెళ్లేందుకు బస్టాండ్ వచ్చినప్పుడు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు.




## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయితీ బోడెరెడ్డివారి కోట గ్రామంలో అయోధ్య రామాలయ పీఠం నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలు కార్యక్రమం ఓ వేడుక లా గ్రామస్తులు నిర్వహించారు. స్థానిక రామాలయంలో హైందవ సాంప్రదాయ బద్ధంగా శ్రీరాముని అక్షింతల పాత్ర కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, నిర్వహించి గ్రామం నుండి ఊరేగింపుగా పంచాయతీలోని గ్రామాలకు అక్షింతల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అక్షింతల పాత్రను ఊరేగిస్తూ జైశ్రీరామ్ నినాదాలతో చెక్కభజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామాలకు వెళ్లి పవిత్రమైన అక్షింతలను పంపిణీ చేసి ఈ అక్షింతలను ఇంట్లో పవిత్రంగా ఉంచుకొని పూజా సమయాల్లో ఉపయోగించుకుంటే మంచిదని హితవు పలికారు. ఊరేగింపు కార్యక్రమానికి మండలంలోని శ్రీరామ భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్బంగా ప్రొద్దుటూరులోని కాన్పుల హాస్పిటల్ వీధిలో, టీడీపీ రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లులు (ముగ్గుల ) పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట ఈ ముగ్గుల పోటీల నిర్వహణ కోసం లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన సిఎం సురేష్ నాయుడు, ఈ పోటీల్లో ప్రతిభ చూపి, విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పాల్గొన్న అందరికీ కూడా బహుమతులు అందజేశారు. ఇక ఈ రంగోలి కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ మల్లేశ్వరి, మహిళా అధ్యక్షురాలు నల్లబోతుల పావని, 10వ వార్డు నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొని, సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.



## ఎంపీ మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గునిశెట్టి రమేష్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ఆదివారం సంక్రాంతి సందర్భంగా పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసి వాణిజ్య విభాగం అధ్యక్షులు, సెక్రెటరీ గునిశెట్టి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విశిష్టతను అందరికీ తెలియచేయాలని అధ్యక్షులు, స్టేట్ వాణిజ్య విభాగం సెక్రెటరీ గుని శెట్టి రమేష్ కి చెప్పినట్లు అన్నారు. అందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలను కలిసిన తట్టి శ్రీనివాసులు రెడ్డి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా ఇటీవల నియమితులైన తట్టి శ్రీనివాసులు రెడ్డి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా వారికి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పండుగ వేళ మంత్రి,ఎంపీలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించినట్లు తెలిపారు. వారి సూచనలు,సలహాలు మేరకు పనిచేసే వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. అదేవిధంగా తనకు ఈ అవకాశం కల్పించినందుకు వారిని కలిసి మరోసారి కృతజ్ఞతలు తెలిపినట్లు తట్టి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు ఉన్నారు.



## భవన నిర్మాణ కార్మికులు శ్రమ జీవులు

(మొదటి పేజీ తరువాయి)పూర్తి చేయాలని సూచించారు. బేస్మెంట్ లెవల్ కు వచ్చాక 5లక్షలు సహాయం అందిస్తానని తెలిపారు. దీనితో పాటు వారు ఏకత్రాటి పైకి వచ్చి యూనియన్ గా ఏర్పడితే వారి సంక్షేమానికి 50 లక్షల నిధి ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సేవ, అభివృద్ధి చేసి వుంటే వారికి, లేని పక్షంలో వైసీపీ కి ఓటేయాలని పిలుపునిచ్చారు. కాగా ఈ సందర్భంగా కార్మికుల కార్యాలయ నిర్మాణానికి చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి చెరో లక్ష రూపాయల సహాయం అందిస్తామని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిట్టా బాలాజీ, సత్యం, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాయకులు నాగరాజు, కార్యకర్తలు, ఏపిజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో గట్టు ఎక్కేదెలా...!

(మొదటి పేజీ తరువాయి)జొన్న సాగులో ప్రస్తుతం పంట నూర్పిల్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మినుము పంట సాగులో అనుకున్న మేర దిగుబడులు రాలేదు. పత్తి ధరలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయి. మంచి ధర లేకపోవడంతో గత ఏడాది పండించిన పత్తిని ఇంట్లోనే ఉంచుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి ఏది ఏమైనా ఈ తరుణంలో రైతులను ప్రభుత్వమే ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## జూదం, కోడిపందెం ఆడుతున్న 17 మంది అరెస్ట్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఒక చోట జూదం మరొకచోట కోడిపందెం ఆడుతున్న 17 మందిని వేరువేరు ప్రాంతాల్లో మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి తాలూకా సిఐ ఎన్ శేఖర్, ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం బసిలికొండ పంచాయితీ రామాచార్లపల్లికి సమీపంలోని గంగన్న గారి పల్లి వద్ద పెద్ద ఎత్తున జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 7450 నగదు సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై సీఐలు తెలిపారు, పసినికొండ పశువుల ఆసుపత్రి దగ్గర కోడిపందెం ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసి 7500 నగదును సీజ్ చేసినట్లు సీఐ ఎం శేఖర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. పట్టుబడిన జ్యోతులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం వారిపై ఏపీ గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.





## విజేతలకు బహుమతులు పంపిణీ

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణం లోని శిల్పారామం లో జాతీయ యువజన వారోత్సవాలు మరియు సంక్రాంతి సంబరాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు నిర్వహించిన చెంచాతో నిమ్మకాయ పోటీలను శిల్పారామం పరిపాలనధికారి సుధాకర్ ప్రారంభించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన ఈ పోటీలలో మహిళల్లో ప్రథమ బహుమతి సుమన శ్రీ, ద్వితీయ బహుమతి జాహ్నవి, తృతీయ బహుమతి గంగాదేవిలు విజేతలుగా నిలిచారు. మహిళా విజేతలకు శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి కార్యదర్శి సునీత, చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి ఉపాధ్యక్షురాలు అనూష, ప్రధాన కార్యదర్శులు హేమలత, లక్ష్మీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

## కోడి పందాలపై పోలీసులు దాడి

**ములకలచెరువు, మేయర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని సోంపల్లి పంచాయితీ అడవినాయనిచెరువుపల్లి సమీపంలో ఆదివారం కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై గాయత్రి తన సిబ్బందితో దాడులు జరిపి 10 మంది కోడిపందెం రాయులను అరెస్టుచేసి వారివద్ద నుండి 9520 రూపాయలు నగదు,3 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు. దాడిలో సిబ్బంది గణేష్, శంకర్ నాయక్, సుబ్బు, వెంకీ, హరి, సిరాజ్, అమరీష్ పాల్గొన్నారు.

## వేడుకగా భోగి పండుగ



**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాలలో ఆదివారం భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేకువజామునవే భోగి మంటలు వెలిగించారు. చిన్న పిల్లలకు రేగి పండు తలపై పెట్టి స్నానాలు చేయించారు .సంక్రాంతికి ముందు వచ్చే రోజు భోగి పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. ఈ క్రమంలో మండల ప్రజలు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఏడాది పొడవునా సిరిసంపదలతో ధాన్య రాశులతో కళకళలాడాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని పాడి పంటలతో, పసిడి రాశులతో వర్ధిల్లాలని దేవుళ్లను వేడుకున్నారు.

## కీడు తొలగాలి ఏపీ వెలగాలి-భోగి సంకల్పం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** భోగి పండుగ సందర్బంగా తెలుగుదేశం-జనసేన పార్టీల పిలుపు మేరకు ప్రొద్దుటూరులో ఆదివారం టీడీపీ రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కీడు తొలగాలి ఏపీ వెలగాలి - భోగి సంకల్పం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ మల్లేశ్వరి, మహిళా అధ్యక్షురాలు నల్లబోతుల పావని, 10వ వార్డు నల్లబోతుల నాగరాజు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి యమ్మనూరు ఆంజనేయులు, ప్రొద్దుటూరు యువత పట్టణ కార్యదర్శి పల్లె సాయిరాం, మాజీ కౌన్సిలర్ పి. చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణముల చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

**కలికిరి మేజర్ న్యూస్ :**కలికిరి మండలం, పత్తేగడ గ్రామం, కొటాల గ్రామ కాపురస్థురాలు సంకు శంకరమ్మ శుక్రవారం రాత్రి తన ఇంటికి తాళం వేసుకొని, అదే వూరిలో కాపురముండు తన కుమార్తె ఇంటిలో పడుకొని, మరుసటి రోజు శనివారం ఉదయము తన ఇంటికి రాగా అప్పటికే ఎవరో తన ఇంటి తాళం పగులగొట్టి, ఇంటిలో గల బీరువా నుండి సుమారు 10 గ్రాముల బంగారు నగలను దొంగిలించుకొని వెళ్ళినట్లు గుర్తించి, కలికిరి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై ఎస్.కె.రహీముల్లా కేసు నమోదు చేసి, తన సిబ్బంది ఏ ఎస్ ఐ మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ మనోహర, కానిస్టేబుల్ చైతన్యలతో కలిసి ముమ్మర



దర్యాప్తు చేసి, అదే రోజు సాయంత్రము మేడికుర్తి - సొరకాయలపేట క్రాస్ బస్సు స్టాప్ వద్ద పీలేరు మండలం కోటపల్లికి చెందిన షేక్ బావాజీ అలియాస్ బాబును అరెస్టు చేసి, అతని వద్ద నుండి చోరీ చేసిన మొత్తము బంగారు నగలను స్వాదీనము చేసుకొని, ఆదివారం ముద్దాయిని రిమాండుకు తరలించినట్లు వారు తెలిపారు. ఈ కేసును 12 గంటలలోపే ఛేదించిన కలికిరి ఎస్సై.రహీముల్లా, ఏఎస్ఐ మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ మనోహర, కానిస్టేబుల్ చైతన్యలను వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్.సురేష్ కుమార్ అభినందించారు.

## కీడు తొలగాలి., ఏపీ వెలగాలి

### -ఈ ఏడాది టీడీపీ ప్రభుత్వం ఏర్పాటుతో అన్నీ శుభాలే
### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం చీకటిలోకి నెట్టబడిందని, ఆయన హయాంలో గత నాలుగేళ్లుగా రాష్ట్రం అభివృద్ధి లోనూ, ఆర్థికంగానూ పూర్తిగా వెనుకబడిందని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్‌రాయుడు అన్నారు. ఆదివారం నాడు బత్యాల భవన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డిపై ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు జీవో నెంబర్-1 తీసుకోచ్చారని, తద్వారా ప్రశ్నించే ప్రతిపక్షపార్టీల గొంతు నొక్కుతున్నారని విమర్శించారు.జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేసి నిధులు, సహజ సంపదలను కొల్లగొట్టి లక్షల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకులపై అక్రమ కేసులు బనాయించి చీకటి జీవోలు అమలు చేస్తూ నిర్బంధానికి గురి చేశారని అన్నారు.లిప్రతిపక్ష నాయకుడి పాత్రలేని అంశాలలో కూడా ఆయన పాత్ర ఉన్నట్లు కథలు అల్లి అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తూ కుట్రపూరిత చర్యలుకు దిగిన కక్షపూరిత జబ్బు కలిగిన మానసిక రోగి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.లిలి2023లో ఏపీని అన్ని విధాల వెనుకంజకు నెట్టి మహిళలు, దళితులపై వేధింపులలో మాత్రమే ముందు వరుసలో ఉంచిన సైకో జగన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కేవలం ఇసుక మీదే



జగన్ రెడ్డి రూ. 40 వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు.రానున్న ఎన్నికలలోనైనా సమర్ధుడైన నాయకుడిని ఎన్నుకొని రాష్ట్రాన్ని చీకటి నుంచి వెలుగులోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజానీకంపై ఉందని అన్నారు. భోగి మంటల్లో సైకో పాలకుల దుర్మార్గపు చట్టాలు, జీవో ప్రతులు, సైకో పాలనను దగ్ధం చేసి రాష్ట్ర ప్రజల్లో వెలుగులు నింపే టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి రావాలని కోరుతూ సంక్రాంతి పండుగ జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకుపిలుపునిచ్చారు. దుర్మార్గాలన్నీ భోగి మంటల్లో కాల్చివేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బత్యాలను టీడీపీ కుటుంబసభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. సంక్రాంతి సందర్భంగా తెలుగు తమ్ముళ్లకు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం చీకటి జీవో ప్రతులు భోగి మంటల్లో దగ్ధంచేస్తూ "కీడు తొలగాలి.. ఏపి వెలగాలి" అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో జీవో పత్రాలను కాల్చిన టిడిపి మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్‌బాబు

**కడపబ్యూరో మేజర్ న్యూస్:**రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది ఈ సంక్రాంతి భోగి పండుగ పర్వదినం రోజున ఇంటి వద్ద భోగి మంటల్లో జీవ పత్రాలు కాల్చిన కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వివిఎస్ అమీర్ బాబు, అలంకానిపల్లె లక్ష్మీరెడ్డితో కలిసి వివిఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక రాక్షస పరిపాలన నియంతన పాలన విలయ తాండవం చేస్తూ ప్రజలను సుఖశాంతులతో జీవించేలాగ చేయడంలేదని, ఎప్పుడూ నిత్యము ఏదో ఒక అరాచక కార్యక్రమాలతో, ఈ రాష్ట్రం అట్టోడికి పోతుందని మరి ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలు సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విసిగి పోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు, సంక్షేమ పథకాలను పూర్తిగా నెరవేరేమైపోయిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము అధికార దాహంతో , మరి ధన ఆశతో ఈ రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తూ దేశంలోనే మన రాష్ట్రాన్ని నవ్వుల పాలు చేసినటువంటి ఘనత సైకో జగన్మోహన్ రెడ్డికె దక్కింది అన్నారు. మరి ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడెప్పుడు గద్ద దింపాల మళ్లీ నూతన ప్రభుత్వము ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వాన్ని అందించాలా అటువంటి నాయకుడు ఎవరైనా ఉన్నాడు అంటే ఒక నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు, ఆంధ్రరాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు, రాబోయే ఎన్నికలలో కచ్చితంగా, రాష్ట్ర ప్రజలు తెలుగుదేశాన్ని అఖండ మెజార్టీతో గెలిపిస్తారని విశ్వాసం ప్రజల్లో ఉంది మరి ఈనాడు ఎంత పవిత్రమైన భారత దేశంలోనే అతిపెద్ద పండగ ఈ సంక్రాంతి పండగ మరియు సంక్రాంతి పండుగ పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖశాంతులతో జీవించాలని, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, వాళ్లు నిత్యము సుఖశాంతులతో



ఆనందించాలని తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు, మరియు 15 వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య, ప్రముఖ న్యాయవాది మరియు కడప నగర ఉపాధ్యక్షులు లింగాల శివ శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమారుడు మురళీమోహన్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్,6వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఇప్పల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ,39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, ఉక్కాయపల్లి శంకర్ యాదవ్, 19వ డివిజన్ మహిళ సీనియర్ నాయకులు మరియు కడప జిల్లా మహిళ అధికార ప్రతినిధి కటారి స్వర్ణలత, మృత్యుంజయ కుంట నూరు భాష, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్ధ పాలనతో ప్రజలకు ఇబ్బందులు

### - నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్
### - జనసేన నాయకులతో కలిసి చీకటి జీవోలు దగ్ధం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన పల్లె పిలుస్తుంది రా కదలి రా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జనసేన నాయకులతో కలిసి భోగి మంటల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు చీకటి జీవోలను భోగి మంటల్లో తగలపెట్టారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అయిన నవరత్నాలు మరియు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలలో 85 శాతం ఫెయిల్ అయ్యారని, జగన్ రెడ్డిపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షం గొంతు నొక్కేసేందుకు తెరపైకి తీసుకువచ్చిన చీకటి జీఓ-1 తీసుకువచ్చి, పోలీసులను అడ్డుపెట్టి ప్రతిపక్ష నేతలు కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నారని ధ్వజమెత్తారు.ఆనంతరం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి విధ్వంసక,కక్షసాధింపులతో 2023వ సంవత్సరం రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోయిందని పేర్కొన్నారు.ప్రజల కష్టాలు తీరాలంటే జనసేన - టిడిపి కూటమి అధికారంలోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి చాణక్య తేజ్,పట్టణ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్,ఆర్.జె.వెంకటేష్, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనే యులు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,యువ నాయకులు శ్రీరామ హరిహరన్, తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్దప్ప,మోడెం నీలకంఠ, మేకల రెడ్డి శఖర్ మునిరాజ,చల్లా నరసింహులు,చల్లా శ్రీనివాసులు, మాకినేని చంద్రశేఖర్,నరసింహులు, పులగంటి కొండ్రెడ్డి,గురుమూర్తి, రఘునాథ్ నాయుడు, సోమశేఖర్, పసుపులేటి మోహన,వినోద్ ,ప్రభాకర్,సాకే



కృష్ణమూర్తి, రామాం జనేయులు, శంకర,చుక్కా విజయ్,కత్తి లక్ష్మన్న, దాదాపీర్, జయరామ్, ఆంజనేయ రెడ్డి,మహిళలు మైథిలి, ఉషారాణి, విజయమ్మ,ప్రమీల, నందిని,జనసేన సోను,సుప్రీమ్ హర్ష, మలసాని వినయ్ కుమార్ రెడ్డి,షేక్ యాసిన్,సాయి ప్రవీణ్,శేఖర్, బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సంబరాలు



-దోశెలు, అత్తిరసాలు, వడలు, స్పెషల్..

-పంచరంగుల ముగ్గులు వేసి ఆవు పేడతో గుబ్బిళ్ళు

-హరిలోరంగ హరరీ..! అమ్మాయి గారి పనిహరీ..!

-పిండి వంటలు, తీపి పదార్థాలతో ఇల్లంతా మధురం

-గంగిరెద్దులతో భిక్షాటన కోసం వచ్చిన జంగం దేవర

-కోడిపుంజు వర్ణాలు నెమలి, కాకి, డేగ, పింగళి,

చిన్నపిల్లకోడి, గాజు పుంజు

మన సంప్రదాయాలను సంస్కృతిని ప్రతిబింబించే సంక్రాంతి వేడుకలు శుభ సాంకేతాన్ని అందిస్తాయి. కనుక పండగ రోజు తెల్లవారుజామున ప్రొద్దున్నే లేచి ముస్తాబైన కన్నెపిల్లలు తమ ఇండ్ల ముందు శుభ్రం చేసి ప్రసన్న పంచరంగుల ముగ్గులు వేసి వాటి మధ్యన ఆవు పేడతో చేసిన గుబ్బిళ్ళు పెట్టి పూలు పెట్టి పసుపు కుంకుమలతో పూజిస్తారు.

"సుబ్బి గొబ్బమ్మా సుబ్బణ్ణివ్వావే
తామర పువ్వంటి తమ్ముణ్ణివ్వావే
చామంతి పువ్వంటి చెల్లెల్ని వ్వావే
మొగలి పువ్వంటి మొగుడినివ్వావే" అంటూ పల్లెటూరి కన్నెపిల్లలతో పాటు మహిళా మణులు జానపద గేయాలను తమ తీయని కంఠంతో పాటు చేసే కోలాటం దృశ్యం ఎంతో కన్నుల పండుగగా ఉంటుంది. మూడు రోజులపాటు బ్రహ్మాండంగా భారీ వ్యయంతో జరుపుకునే సంక్రాంతి పండగ తొలిరోజు భోగినాడు ఇండ్లలోని చెత్తాచెదారం అట్టపెట్టెలు కట్టెలు పాత వస్తువులు సేకరించి భోగి ముందు రాత్రి వీధి ప్రధాన కోడళ్ళు మంటలు వేస్తారు. ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటల వెలుగుల్లో మరుదినం మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. కర్మసాక్షి సూర్య భగవానుడు దక్షిణాయ ఎగిసి ఉత్తరాయణం పుణ్యకాలం మొదలయ్యే ఈ పర్వదినాన్ని మకర సంక్రాంతిగా దేశమంతట ఎంతో వైభవంగా జరుపుకుంటారు. పండగ పెళ్లి రోజు సాయంకాలం ఐదేళ్ల లోపు పిల్లలందరినీ ఒకచోట కూర్చోబెట్టి ముత్తైదువులు బాల రెష్టాలు లేకుండా ఉండాలని జీవిస్తూ తలమీద భోగి పళ్ళు (రేగి పళ్ళు చెరుకు గడ ముక్కలు చిల్లర నాణ్యాలు కలిసినవి) వేస్తారు. భోగినాడు పల్లె ప్రాంతాలలో పడిన శ్రమ ఫలించి పంటలు ఇంటికి



చేరడంతో ఆనందోత్సవాలతో చేసుకొనే పండగ సంక్రాంతి నాడు గంగిరెద్దులతో భిక్షాటన కోసం వచ్చిన జంగం దేవర్లు గ్రామాలలోని వీధుల్లో సంచరిస్తూ భిక్షాటన



చేయడం సహజం." డూడూ! బసవన్నా! అయ్యగారికి దండం పెట్టు. అమ్మగారికి దండం పెట్టు." అంటూ గంగిరెద్దుల చేత వారు చేయించి విన్యాసాలు గ్రామీణ పిల్లలకు పెద్దలకు రంజింప చేస్తూ బాగా ఆకట్టుకుంటాయి. జంగం దేవర్ల ప్రశ్నలకు బదులు ఇచ్చినట్లు తలఊపుతుంటే గంగిరెద్దు మెడలో ఉన్న జేగంటల శబ్దం శ్రావణానందంగా ఉంటుంది. సంప్రదాయంగా ప్రారంభమయ్యే ఈ పండగ తొలి రోజు పెనం పై సుర్ర్.. మంటూ దోశె లతో ధాన్య లక్ష్మీనీ స్వాగతం పలుకుతారు. దోశలు ఉదయం మొదలుకొని సాయంకాలం వరకు దోశలు పెనంపై సుర్ర మంటూనే ఉంటాయి. ఉదయం ఫలహారం దోశలు, మధ్యాహ్నం భోజనం బదులు దోశలు, రాత్రి కూడా తనివి తీర దోషలతోనే మూడు పూటలా హిందువులు ప్రతి ఒక్కరు కడుపు నింపుకుంటారు. ఆరోజు ఇంటికి అతిధి ఏ ఊరు వచ్చిన దోషలతోనే పలకరిస్తారు."హరి లో రంగ హరీ..! అమ్మాయి గారి పని హరి..!"సారీ..! అమ్మాయి పని హరి కాదండోయ్..! హరిలో రంగ హరి..!'అంటూ దాసుల పాటలతో శుభ ప్రధంగా మొదలయ్యే పండుగ మకర సంక్రాంతి రెండవ రోజు బూడిద గుమ్మడికాయతో హారతి



లాగా ఇంటిని దిష్టి తీసి ఆ రోజు కొత్త బియ్యంతో చేసిన పిండి వంటలు, తీపి పదార్థాలతో ఇల్లంతా మధురంగా ఉంటుంది. ఈ సంక్రాంతి వేడుక మూడోరోజు కనుమ( పశువుల పండగ) నాడు గోపూజ చేస్తారు. ఆవులను, ఎద్దులను, బర్రెలను, ఏను పోతులను స్నానాలు చేయించి, ఆయిల్ పెయింటింగులతో కలర్ పేపర్లతో కొమ్ములను అతికించి, అలంకరించి వాటికి పొంగలి తినిపించడం శుభప్రదంగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో... పాలిచ్చే గోవులకు పసుపు కుంకం..! పనిచేసే బసవడికి ప్రతి పుష్పం..!" అంటూ పశువులను పూజించి వాటికి కృతజ్ఞత తెలియజేయడం మన సంప్రదాయం! ఆ దినం అత్యంత రుచికరమైన అలసంద వడలు ప్రతి ఇంట అలరిస్తాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల లో చిట్లకుప్పలను ఏర్పాటు చేసి కాటమదేవర పూజ అనంతరం నిప్పు అంటించి పశువులను బెదిరిస్తారు. బోగినాడు ఆడపిల్లల సంబరం అయితే సంక్రాంతి నాడు మగపిల్లలు రంగురంగుల డిజైన్లతో తయారుచేసిన గాలిపటాలు పందాలతో నీలాకాశంలో తెలియాడుతుంటాయి. గ్రామీణ ప్రాంతాలలోని చింత మామిడి తోటల్లో కోడి పందాలను చూడడానికి ఎంతో ఉత్సాహంతో జనం గుమిగూడుతారు. కోడిపుంజుల వర్ణాలు ఈక ను పట్టి నెమలి, కాకి, డేగ, పింగళి, చిన్నల్లకోడి, గాజు, పుంజు అని అందగాళ్ళు వివిధ పేర్లతో పిలవడం పరిపాటి. కత్తుల పొది లోని పదునున్న పీట కత్తి, పక్కత్తి అని పేర్లతో పిలవబడే ప్రమాదకరమైన కత్తులను కోడి ఎడమ కాలికికట్టి, కోడి పుంజులను పౌరుషం పోసి ,రెచ్చగొట్టి పందానికి వదలడం ఆటగాళ్ల కళా నైపుణ్యం ఈ పండగ సరదా సంబరం.

-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ భాష,
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్.

## అందరి జీవితాలలో కొత్త వెలుగు నింపాలి

-భోగి మంటలు వెలిగించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డులో కోతి సమాధి సమీపంలో నూతనంగా నిర్మించిన రాయల్ ఫంక్షన్ హాల్, ఏసీ లాడ్జిని ఆదివారం ఎంపీ అవినాష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా రాయల్ ఫంక్షన్ హాల్ ప్రోప్రైటర్స్ గాజుల బాబయ్య, కౌన్సిలర్ గాజుల సలీమా ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన భోగి మంటలను ఆయన వెలిగించి భోగి పండుగ భోగభాగ్యాలతో పాటు అందరి జీవితాలలో కొత్తవెలుగు నింపాలని అందరికీ భోగిశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయల్ ఫంక్షన్ హాల్ ఏసీ లాడ్జిని ఆయన మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఫంక్షన్ హాల్, లాడ్జిలో మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘ కార్పొరేషన్ చైర్మన్ రసూల్, జేసిఎస్ ఇంచార్జ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, బలిజసంఘ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ సింగల్ గుండా అధ్యక్షుడు ఈశ్వరయ్య, కో ఆప్షన్‌నెంబర్ దాసరి చంద్రమౌళి, డేనియల్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటా ఆనందాలు వెల్లి విరియాలి

-ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లి విరియాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ,మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డిలు ఆకాంక్షించారు. భోగి పండుగ సందర్భంగా ఆదివారం రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డి గారిపల్లెలోని వారి నివాసంలో వెయ్యి మందికి పైగా పేదలు,బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎం ఎల్ ఏ మోహన్ రెడ్డి లు బట్టలను పంపిణీ చేశారు. భోజన ఏర్పాట్లును కూడా చేయించారు. ఈ సందర్భంగా పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు తమను కుటుంభ సభ్యులవలే గౌరవించి బట్టలు పంపిణీ చేసి,భోజనాలు ఏర్పాటు చేయించడం అభినందనీయమంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భోగిమంటలు వేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి భోగి పండుగ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డిలు తమ నివాసంలో కుటుంభ సభ్యులతో కలసి భోగి మంటలు వేశారు. సంక్రాంతి సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లను పెద్ద ఎత్తున ప్రజలు, యువకులు, నాయకులు కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో సానుకూల మార్పులకు సంకేతం కావాలని, ప్రజలు సిరిసంపదలుతో తులతూగాలని, సంపూర్ణ ఆయుర ఆరోగ్యాలుతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు జనార్దన రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జెడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,వైస్ ఎంపిపి బాబు, సర్పంచులు అయోధ్యపురం నాగభూషన్ రెడ్డి,వెంకటరెడ్డి,ఆయూబ్ ఖాన్,వెంకట్రామిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, యువజన విభాగం సూరం వెంకట సుబ్బారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపిపి మురళీధర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సత్యాయాదవ్ తదితర సర్పంచులు,ఎంపీటిసిలు, నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# కమనీయంగా శ్రీ రంగ నాథ స్వామి గోదాదేవిల కళ్యాణం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని భోగి పండుగ నాడు శ్రీ రంగనాథ స్వామి, గోదాదేవి అమ్మవార్ల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి పులివెందుల పట్టణానికి చెందిన అధ్యాపకులు శ్రీనివాసులు మంజుల వెంకటరామిరెడ్డి ,ఉమాదేవి దంపతుల సహకారంతో ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా గోదాదేవి ఆలయంలోని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవిఅమ్మ వారు శ్రీ రంగనాథ స్వామి వార్లను తన భక్తితో ఏ విధంగా వివాహమాడింది భక్తులకు వివరించారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆలయ సిబ్బంది, చల్లా వంశీయులు పాల్గొన్నారు.

**శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సంక్రాంతి వేడుకలు.** పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో మన సంస్కృతి- మన పండుగలు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలు మూడు రోజులపాటు కొనసాగుతాయని ఈవో తెలిపారు. కార్యక్రమాల్లో భక్తులు,ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేశ్వర్ లు సిబ్బంది పాల్గొన్నారు.




# అంబరాన్ని అంటిన భోగి ఉత్సవాలు

## గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**రాజుపాళెంమేజర్ న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం భోగి పండుగను పురస్కరించుకుని టంగుటూరు లోని మదన గోపాల స్వామి ఆలయం ఆవరణంలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించారు. మండల వైసీపీ యువనాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళలు పోటాపోటీగా అద్భుతంగా ముగ్గులు వేశారు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ముగ్గుల పోటీలను తిలకించారు. చక్కని ముగ్గులను ఎంపిక చేసేందుకు ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు ఈ పోటీలో ప్రథమ బహుమతి రూ 5,000వేలులక్ష్మీదేవి, రెండవ బహుమతి రూ 3,000 వేలు సువర్ణ, మూడవ బహుమతి రూ 2,000 వేలు భార్గవి, నాలుగవ బహుమతి రూ1,000 రూపాయలు ఉమామహేశ్వరి గెలుపొందారు. ఈ పోటీలో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్‌బహుమతులుగాహాట్ బాక్సులను అందించారు ఈ కార్యక్రమంలో శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గోన వెంకటసుబ్బారెడ్డి, ధని రెడ్డి భాస్కర్ రెడ్డి, కొట్టాల రంగారెడ్డి, మహేశ్వర రెడ్డి, నవనీధర్ రెడ్డి పాల్గొన్నారు

# తంబళ్లపల్లి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

– సంస్కృతి ,సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి పండుగ – తంబళ్లపల్లె టిడిపి నాయకులు దాసరి పల్లి జయచంద్ర రెడ్డి

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలకు టిడిపినాయకులుదాసరిపల్లి జయ చంద్ర రెడ్డి సంక్రాంతి పండుగ శు భాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకే సంక్రాంతి పండగని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేసే విధంగా జరుపుకునే సంక్రాంతి పర్వదినం ప్రతి కుటుంబాన్ని ఆనం దాన్ని కలిగించేలా భగవంతుడు కృప ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే నియోజక వర్గంలోని ప్రజలు సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంక్రాంతి, కను మ పండగ జరుపుకోవాలని అన్నారు. మన పూర్వీకుల ఆచారాలను మరిచిపో కుండామూడురోజులపాటు పండ గను నిర్వహించుకోవడం సంతోషక రమని అన్నారు. తెలుగు ప్రజలం దరూ పెద్ద పండగగా సంక్రాంతిని జరుపుకోవడం ఆనవాయితీగా ఉం దని ఇలాంటి పండగ రోజున దూర ప్రాంతాలలో ఉన్న వారు కూడా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబం సభ్యులందరితో కలిసి ఆనందంగా జరుపుకునే ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలను వెలుగులు నింపే విధంగా ఉండాలని ప్రశాంత వాతావరణంలో ఈ పండగను ప్రతి ఒక్కరూ జరుపు కోవాలని కోరారు. ముఖ్యంగా రంగురంగుల రంగవల్లల తో ప్రతి ముంగిట ఆకర్షణీయమైన ముగ్గులు వేసి సంక్రాంతికి స్వాగతం పలికే విధంగా ప్రతి ఒక్కరూ ఈ పండుగను జరుపుకోవాలని కోరారు.



# నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

– మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అకాంక్ష



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సంక్రాతి పర్వదినాన మదనపల్లె నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు షాజహాన్ బాషా అకాంక్షించారు. ఆదివారం భోగి పండుగను పురస్కరించు కుని బైపాస్ రోడ్డులోని ఓం శక్తి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ సంక్రాతి పర్వదినం చాలా ప్రాముఖ్యమైందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమన్నారు. అన్నిమతాల వారు పర్వదినాలను కలిసిమెలసి జరుపు కోవడం మన లౌకిక వాదానికి నిదర్శనమన్నారు. ఇందులో భాగంగా ఓం శక్తి మాల ధరించిన మహిళలతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాలస్వామి,నవీన్ చౌదరి,నాదెళ్ల శివన్న,రఘుపతి నాయుడు,మల్లికార్జున నాయుడు,శ్రీరామ్ వినోద్ కుమార్, రసూల్, మంజునాథ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ అయోధ్య శ్రీ రామ అక్షింతలు పంపిణీ కార్యక్రమం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని తాతిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీఅయోధ్యశ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది ఇంటింటికి వెళ్లి జైశ్రీరామ్ అనే నామకరణతో తాళాల భజనలతో జైశ్రీరామ్ అనే జండా ఆవిష్కరణతో ఆ గ్రామంలో ప్రతి ఇంటికి అక్షింతలు ఇచ్చి జైశ్రీరామ్ అనే నామంతోఅక్షింతలుప్రతి ఇంటికి సమర్పించా మన్నారు. తాతిరెడ్డిపల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలోఈకార్యక్రమం గ్రామ ప్రజలు పేర్కొన్నారు.



# జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీనివాసనగర్ లో వార్డు కౌన్సిలర్ జిలానీ బాష ఏర్పాటు చేసిన బీస్ట్ జిమ్ సెంటర్ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. లోపల జిమ్ ఎక్యుప్మెంట్ ను పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్కరూ ప్రతి రోజు వ్యాయాయం చేయాలని సూచించారు. శారీరక ధృఢత్వంతో పాటు, ఆరోగ్యం దీని వలన లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవినాగరాజు,వైస్‌చైర్మన్‌బంగారురెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గడపగడపకు అపూర్వ ఆదరణ

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని 2వ వార్డులో ఆదివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రజల నాయకుల నుండి అపూర్వ ఆదరణ తో సాగిన ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుదీర్ రెడ్డికి, యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డికి స్థానిక నాయకులు వైఎస్‌ఆర్సిపి జిల్లా కార్యదర్శి దండే రవి ప్రకాష్, జిల్లా నాయకులు వర్రా డేవిడ్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యేమాట్లాడుతూసంక్షేమపథకాలు సంపూర్తిగా అంద జేస్తున్న సీఎం గెలుపొందించాలని,తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిం చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ వర్రా చంద్రకళ, మున్సిపల్ కోఆర్డినేటర్ సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గొంటువారిపల్లె గ్రామంలోని 150 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం గంగనపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ ప్రధానయువ నాయకుడు అయినటువంటి బసిరెడ్డి రవీంద్రారెడ్డి (హొండా) ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం మా సర్వశక్తుల ప్రయత్నిస్తామని, నిరం తరం శ్రమిస్తామని పార్టీ అభివృద్ధి మా లక్ష్యమని, తెలుగుదేశం పార్టీని అధికార పార్టీగా చూడడమే మా ఆశయం అని ఆయన తెలియ జేశారు ఆయన ఆధ్వర్యంలో వారి బంధువుఅయినా కాశీనాయన మండల పరిధిలోని గొంటు వారి పల్లె గ్రామానికి చెందిన కొండా రామసుబ్బారెడ్డిని వారి బంధువులను, ఆయన వర్గ ప్రజలను వైసిపిపార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరు సందర్భాన్ని పురస్కరిం చుకొని మాజీ ఎమ్మెల్యే కొనేటి విజ యమ్మ, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోసన్న, గొంటు వారిపల్లెకు ఆహ్వానం మేరకుచేరుకునిగౌరవంగా పార్టీలోక ి ఆహ్వానించిఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరి సమస్యలను తెలుసుకుని అ సమస్య మార్గాలను గురించి తెలి యజేసి ఇదే మావాగ్దానం అంటూమా ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత ప్రభుత్వము లాగా కాకు ండా కచ్చితంగా ఇచ్చిన మా మాటలను నిలబెట్టు కుంటామని తెలియజేసి గొంటువారిపల్లి గ్రామ ప్రజల సమక్షంలో150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం అయినది. ఈ యొక్క కార్యక్ర మంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువ నాయ కులు రితిష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కం పేటగురివిరెడ్డివీరితో పాటుగంగన్నపల్లె తెలుగు దేశంపార్టీ యువ నాయ కుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి (హొండా), శెట్టిపల్లి పీరావలి, నరసాపురం గ్రామ సర్పంచ్ ఖాజావలి, తెలుగు దేశం పార్టీ, నాయ కులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు. జై తెలుగుదేశం జై తెలుగుదేశం అంటూ నినాదాలు తెలియజేశారు.



# విజేతలకు బహుమతులు పంపిణీ



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం లోని శిల్పారామంలో జాతీయ యువజన వారోత్సవాలు సంక్రాంతి సంబరాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు నిర్వహించిన చెంచాతో నిమ్మకాయ పోటీలను శిల్పారామం పరిపాలనధికారి సుధాకర్ ప్రారంభించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన ఈ పోటీలలో మహిళల్లో ప్రథమ బహుమతి సుమన శ్రీ, ద్వితీయ బహుమతి జాహ్నవి, తృతీయ బహుమతి గంగాదేవి లు విజేతలుగా నిలిచారు. మహిళా విజేతలకు శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి కార్యదర్శి సునీత, చేతులమీదుగా బహుమతులుప్రధానంచేశారు. ఈకార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షురాలు అనూష, ప్రధాన కార్యదర్శులు హేమలత, లక్ష్మీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

# వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల పరిధిలోని రామాయపల్లి ఎస్టి కాలనీలోని 43 మంది బాలబాలికలకు ఆదివారం వివేకానంద ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది చలికాలం నందు దాతల సహకారంతో దాదాపు 400 మంది అనాథలకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. కాలనీలోని పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. గతకొన్నేళ్లుగాకాలనీవాసులకు పలు రకాలుగా సహాయసహకారాలుఅందిస్తున్నామన్నారు. దాతలసాయాన్నిసద్వినియోగంచేసుకుని పిల్లల్ని బాగాచదివించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శిరిగిరి శివ, నాలిరమణయ్య,పీరారెడ్డి,సాయికుమార్, సుధాకర్,శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# భోగి వేడుకల్లో రెడ్యం

## తెలుగు ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపిన రెడ్యం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతూ తెలుగు ప్రజలంతా వేడుకగా జరుపుకునే భోగి పండుగ శుభవేళ ఆదివారం వేకువ జామున తెల్లవారకముందే పల్లె లేచిందంటూ ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామం లో తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి , వారి కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి భోగి మంట వేసి భోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ భగ భగ లాడే భోగి మంటలు సమాజంలో ఉన్న జాడ్యా లను దహించాలనిదిష్టి తీసే భోగి పళ్ళు పిల్లలు ఛీడ పీడల్ని హరించాలని.. సౌభాగ్యాలకు, సంప్రదాయాలతో భోగి పండుగ పిల్లా పెద్దలకు అలరించాలని.. సంక్రాంతి లక్ష్మికి ఘన స్వాగతం పలకా లని.. తెలుగు ప్రజలంతా భోగభాగ్యాలతో ఉండాలని శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మోరు తల్లిని ప్రార్థించ్చినట్లు రెడ్యం వివరించారు. తెలుగు ప్రజలందరికీ రెడ్యం భోగి శుభాకాంక్షలు తెలిపారు.



# భారత్ జూడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా రాయచోటిలో పాదయాత్ర

- గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు -సంఘీభావంగా ఒక మైలు పాదయాత్ర

- బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం - డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్



**రాయచోటి, మేజర్‌న్యూస్:** దేశంలోని బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడమే కాంగ్రెస్ భారత్‌జూడో న్యాయ్ యాత్ర యొక్క ప్రధాన ప్రేరణ అని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు న్యాయం పొందేం దుకు, న్యాయం కోసం ఉద్యమాన్ని చేపట్టేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయ కుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా డిసిసి ఆధ్వర్యంలో పాదయాత్రను స్థానిక బస్టాండ్ రోడ్డు లో వున్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించి పార్టీ కార్యాలయం వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా అల్లాబకష్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మాతృ సంస్థ అయినటువంటి బీజేపీకి కుల మతాలను రెచ్చగొట్టి కేంద్రంలో అధికారం ఎలా చేపట్టాలి అని ఆలోచన తప్ప ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని చెప్పారు. కార్మిక కర్షక శ్రామిక హరిజన గిరిజన వెనుకబడిన బడుగు బలహీన వర్గాలప్రతి ఇంటికి న్యాయం అనే హక్కు చేరేవరకు ఉద్యమానికి చేపట్టిన రాహుల్ గాంధీజీ దిగ్రేట్ అన్నారు. మొన్నకన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు జరిగిన భారత్ జూడో యాత్రకు అపూర్వ స్పందన లభించిం దని,నిన్న మణిపూర్లో ప్రారంభమైన భారత్ జూడో న్యాయ్ యాత్రకు యువతి యువకులు, అన్ని వర్గాల ప్రజలు విజయ వంతం చేసిఈదేశానికిరాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయాల్సిన అవ సరంఉందని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ వైస్ చైర్మన్ కత్వాల్ మహమ్మద్ రఫీ, జిల్లా డిసిసి మైనారిటీ ఛైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా సోషల్ మీడియా చైర్మన్‌నరేష్,జిల్లాఎస్సీసెల్ అధ్యక్షులు మంజునాథ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్ వలీ,డిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ అమీర్ బాషా,జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు దర్బార్ భాష,ఆఫ్రిన్,జిల్లాడిసిసిసెక్రెటరీచాన్‌భాషా, బషీర్ అహ్మద్,పిమహమ్మద్‌అలీఖాన్, అమీర్, యహియా భాష,ఖాధర్ ఖాన్, మహ్మద్ రఫీమండల అధ్యక్షుడు రమణ,నూరుల్లా,తాలుకామహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలురమణమ్మ, విజయ, షబీనా, పార్టీ కార్యకర్తలు సయ్యద్ అలీ, రఘునాథ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తెచ్చిన చీకటి జీవోలను భోగిమంటల్లో కాలుస్తున్న టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



వైసీపీ తెచ్చిన జీవోలను భోగి మంటల్లో కాలుస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోలను భోగిమంటల్లో వేసి టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు ఆదివారంజమ్మలమడుగు మునిసిపాలిటీ పరిధిలోని కన్నెలూరులో జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భోగి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం వైసీపీ తెచ్చిన చీకటి జీఓ లను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కటంటే ఒక్క హామీ సరిగ్గా తీర్చలేదు. జమ్మలమడుగు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించే స్టీల్ ప్లాంట్,ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించి ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక దాని విస్మరించారన్నారు. అలాగే నియోజకవర్గంలో గండికోట,రాజోలి రెండు ప్రాజెక్టుల ముంపు బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి వారిని నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. జగన్ రెడ్డి పాలనపై విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభలకు జనాలు పోటెత్తడంతో చూసి ఓర్చుకోలేక ఒక చీకటి జీఓ తీసుకొచ్చి చేసిన ప్రయత్నానికి న్యాయస్థానం మొట్టికాయలు వేసింది. 2024 లో జరిగే ఎన్నికలకు పూర్తి మద్యపానం చేసిన తర్వాతే ప్రచారానికి వస్తామని ప్రచారం చేసుకున్నారే కానీ కల్తీమద్యం తో పిచ్చి పిచ్చిబ్రాండ్లు తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుకున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా తనను, చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని అప్పుడే రాష్ట్రంతో పాటు మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. చీకటి జీఓలను భోగి మంటల్లో కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, దేవగుడి యూత్,రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబా అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు కొత్త వెలుగులు రావాలి రాష్టానికి పట్టిన దరిద్రం పోవాలి

## పోతు గుంట రమేష్ నాయుడు - బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా భోగి పండుగ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేడు రాజంపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా స్థానిక నాయకులు కార్య కర్తలతో కలిసి భోగిమంటను వెలిగించి సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి భోగిమంట వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేవైఎం పూర్వ జాతీయ కార్యదర్శి పనతల సురేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భోగి మీ జీవితానికి వెలుగు పంచాలని వెలుగుతో పాటు మీ ఇంట సిరులు నింపాలని, సిరులతో మీ మనస్సు సంతోష పారవశ్యం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం కూడా ఈ భోగి పండుగలో పాత వస్తువున్నట్లయితే దహించవేస్తాము అలాగే రాష్ట్రానికి గత నాలుగున్నర సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడాఈభోగిపండుగలో పాత వస్తువులు దహనమైనట్టు త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో అనంతరం మోడీ గెలుపు మేరకు ఈనెల 14 నుండి 22వ తారీకువరకుఅన్ని ఆల యాల్లో స్వచ్ఛభారత్ చేయాలని పిలుపు మేరకు నేడు రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ రేణు ప్రసాద్ రాజుబిజెపిపట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు బిజెపి పార్లమెంట్ నాయకుడు తోట నగేష్ బీజేవైఎంపట్టణఅధ్యక్షులుబొజ్జ అభిరామ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పి రాము బిజెపి నాయకులు నరేష్ సుబ్బరాయుడు పెంచలయ్య పాల్గొన్నారు

# ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు తీసుకురావాలి

- ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు తీసుకురావాలని ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదా యాలకు పర్వదినాలు అద్దం పడతాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సంక్రాంతిని ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. వర్షాల సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండి అన్నదాతల్లో ఆనందం వెల్లి విరియాలని ఆయన కోరుకున్నారు. మన పూర్వీకులు అందించిన ఆచార,సాంప్రదాయాలను మనం కొనసాగించాలన్నారు. పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి భారతీయ సంస్కృతిని విస్మరించరాదన్నారు. ప్రపంచ దేశాలకు సంస్కృతి, సాంప్రదా యాలను పరిచయం చేసిన ఘనత భారతీయులదేనని ఆయన కితాబునిచ్చారు.

# నూర్ భాషా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఓతూరు రసూల్‌కు ఘనసన్మానం

## వైఎస్ కుటుంబ విధేయతే రసూల్ కు వరం – మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం ఎర్రిపల్లె గ్రామంలో 1966లో జన్మించి, 1994 నుండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, పులివెందుల నియోజకవర్గ నూర్ భాషా సంఘం అధ్యక్షుడిగా, అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కు, ఉభయ తెలుగు రాష్ట్రాలకు నూర్ భాషా సంఘం రాష్ట్రఅధ్యక్ష స్థానాన్ని స్వీకరించి, బడుగు బలహీన వర్గాలైన దూదేకుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన ఓతూరు రసూల్, ఎంతో విలువైన ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా త్యజించి, పార్టీ కోసం , వైఎస్ కుటుంబ విధేయుడిగా, నిరంతర కృషి వళుడుగా పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, గతంలో ఎన్నో సందర్భాలలో తనకు రావలసిన పదవులు రాకపోయినప్పటికీ నిరాశ నిస్పృహలు చెందక , పార్టీ వెంట, వైయస్ కుటుంబం వెన్నంటి నడిచిన రసూల్ ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి ప్రదాత అని, ఓర్పుగా నేర్పుగా పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విలువ ఉంటుందని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల నూర్ బాషా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా పదవీబాధ్యతలు స్వీకరించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓతూరు రసూల్ సన్మానసభ ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేయడం జరిగింది. ఈ పౌర సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వంప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి తదితరులు దివంగత నేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వివిధసంఘాల నేతలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓతూరు రసూల్ ను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సీకే వెంకటనాథరెడ్డి, తదితరులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఓతూరు రసూల్ మాట్లాడుతూ, తాను చిన్నతనం నుండి వైయస్సార్ అభిమానిగా రాజశేఖర్‌రెడ్డితో, వివేకానంద రెడ్డితో అనుబంధాన్ని కొనసాగించి, నేడు జగనన్న, అవినాష్ రెడ్డి సహకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన పదవులు ఉన్నా, లేక పోయినా తన చివరి రక్తపుబొట్టు ఉన్నంతవరకు పార్టీ కొరకు శ్రమిస్తానని, తనను నమ్ముకున్న నిరుపేద దూదేకుల కులస్తులు, వికలాంగులు, అనాధలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని , తనకు రాష్ట్ర కార్పొరేషన్‌చైర్మన్‌పదవి వచ్చేందుకు సహకరించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి , వైయస్ మనోహర్ రెడ్డి తదితర వైయస్ కుటుంబ సభ్యులకు జీవితాంతం రుణపడి ఉంటారని పేర్కొన్నారు. లిఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్ , ఖాదర్ భాషా, మస్తాన్, డేనియల్, చప్పిడి జగదీశ్వర్ రెడ్డి , రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీనాయకులుచప్పిడి కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ లీడర్ ప్రదీప్ రెడ్డి, పట్ర సంఘం అధ్యక్షులు సారె విజయ్ కుమార్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెకానిక్ శేఖర్, నూర్ బాషా సంఘం నాయకులు ఫక్రుద్దీన్ , గంగులు తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ఐ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ముగ్గుల పోటీలు

## – బహుమతుల ప్రధానోత్సవం..



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** కడప నగరంలోని విజయదుర్గా కాలనీలో సి ఆర్ ఐ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ జాన పాటి వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి ఆర్ ఐ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ప్రశంసించారు. పవిత్రమైన సంక్రాంతి పండుగ శుభ సందర్భముగా ముగ్గుల పోటీల కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొవడం హర్షనీయమన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి పిలత, రెండవ బహుమతి కల్పనా రెడ్డి, మూడో బహుమతి రమ్య గెలుపొందడం జరిగినది. మొదటి బహుమతిగా అమ్మవారి బంగారు ప్రతిమ, రెండో బహుమతి బంగారు, మూడవ నాలుగో బహుమతి వెండి జ్ఞాపకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిఆర్ఐ సునీల్ జయంత్, జిల్లా బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు,సిఆర్ఐదినేష్ కుమార్, వెంకట లక్ష్మమ్మ, సుబ్బమ్మ,21డివిజన్‌కార్పొరేటర్ సుజాత, సుబ్బరాయుడు,అనిత,రాధాకృష్ణ,విజయ,కాలనీ ప్రముఖులుజయరామిరెడ్డి,ఏసీకొండారెడ్డి, వెంకట సుబ్బయ్య,కాలనీవాసులుతదితరులు పాల్గొన్నారు..

# భోగి మంటల్లో ప్రజా వ్యతిరేక ప్రతులను దగ్ధం చేసిన టీడీపీ శ్రేణులు...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట మండలంలో భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ప్రతులను టిడిపి శ్రేణులు భోగి మంటల్లో దగ్ధం చేశారు. ఆదివారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ సూచనలతో బి.కొత్తకోట పట్టణంలో తెలుగుదేశం పార్టీనాయకుల ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగాఏపీకి పట్టిన కీడు తొలగాలని కోరుకుంటూ రాష్ట్ర సమస్యల ఫోటోలను, పత్రాలను, ప్లకార్డులను భోగి మంటల్లో దగ్ధం చేశారు. అలాగే బి. కొత్తకోట మండలంలోని అచ్చమ్మ కోట గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, టిడిపి నాయకులు, భోగి పండుగ సందర్భంగా కీడు తొలగాలి – ఏపీ వెలగాలి అంటూ భోగిమంటల్లో ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ మస్తాన్, ఎస్సీ సెల్ అద్యక్షుడు సురేంద్ర, తెలుగు యువత అద్యక్షుడురాజా చాకన, టిడిపి నాయకులు కుడుం రంజిత్‌కుమార్,మహేష్‌నాయుడు,టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మ చెరువు మిట్ట నందు గల వెలుగు వృద్ధాశ్రమం నందు సంక్రాంతి సంబరాలు అంబరా న్నం టాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మండల లీగల్ కమిటీ సభ్యురాలు బండపల్లి సుభద్ర,ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సంఖారపు స్వాతి,సుభద్ర సోదరి స్వరూప అడ్వకేట్ విచ్చేయగా పుష్ప గుచ్చాలతో వృద్ధులు వారికి స్వాగతము పలికారు. ఇందులో భాగంగా వెలుగు ఆవరణ మంతా రంగురంగుల రంగవల్లులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అలాగే కృష్ణప్ప గారిహరి దాసువేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ పండుగ భారత దేశంలోనే హిం దూ పండగల్లో అత్యంత ప్రాముఖ్యమైన పండుగని తెలియజేశారు. సంక్రాంతి పండుగ ఆవశ్యకతను తెలియజేయడానికి చెక్కెరపొంగలి, అనప కాయలు, వేరుశనగ కాయలు ఉడికించి ప్రసాదంగా పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు ఆనందోత్సహాలతో పాల్గొన్నారు. ఈ సంక్రాంతి పురస్కరించుకుని వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి మండల లీగల్‌కమిటీ సభ్యురాలు సుభద్రని,ధాత్రి ఫౌండేషన్ వ్యవ స్థాపకురాలు డాక్టర్ స్వాతి మరియు స్వరూపలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్‌రెడ్డి,వెలుగుకన్వీనర్‌ఆర్. భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి,సోషల్ వర్కర్ యం. గీత, వెలుగు సిబ్బంది,చిన్నారులు వృద్ధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు భోగి మంటల్లో వేసిన ప్రభుత్వ జీవోలు



జీవోలను మంటల్లో వేస్తున్న అంగన్వాడీలు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం అంగన్వాడి కార్యకర్తలు తమ నిరసన కార్యక్రమంలో భాగంగా క్రాస్ రోడ్ లో ప్రభుత్వం అంగన్వాడి లపై ప్రయోగించిన ఎస్మా జీవోల ప్రతులను భోగి మంటల్లో వేసి తమ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉదయం ఐసిడిఎస్ కార్యాలయం నుండి పండగపూట సైతం అంగన్వాడీలు తంబళ్లపల్లె పురవీధుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించి ప్రయోగించిన ఎస్మా జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మూడు మండలాల కు చెందిన అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

# భోగి మంటలతో సందడిగా మకర సంక్రాంతి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు,తంబళ్లపల్లి, పెద్దమండ్యం, పెద్దతిప్పసముద్రం మండలంలోని ప్రతి గ్రామంలో ఆదివారం మకర సంక్రాతి పండుగను స్వాగతం పలికారు. మారుమూల గ్రామల్లో ప్రజలు పెద్ద ఎత్తున తెల్లవారుజామునే పెద్దలు ముఖ్యంగా పిల్లలు భోగి మంటలు వేసి మంటల చుట్టూ కోలాటాలు, భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చలి కాచుకున్నారు. తమ లోగిళ్ళలో రకరకాల రంగవల్లులతో అలంకరించి అందులో గొబ్బెమ్మలు తో పాటు గుమ్మడి, తంగేడు పూలు పేర్చి పూజలు నిర్వహించారు. రైతులు పాడి పశువులకు, వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించి పండిన పంటలను దేవుళ్లకు నైవేద్యంగా ఉంచి రాబోయే రోజుల్లో పాడిపంటలతో సిరి సంపదలతో మారుమూల గ్రామాలు విరజిల్లాలని ప్రార్థించారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పిల్లలు గాలి పటాలు ఎగరవేస్తూ సందడి చేశారు. గ్రామాలలోని ఆలయాలు, గ్రామ దేవతల కు మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.

# నిస్సార్ అహ్మద్‌కు అపూర్వ స్వాగతం పలికిన ముబీనా సలీం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం నివాసానికి ఆదివారం మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్ విచ్చేశారు. ముందుగా ఆయనకు ముబీనా సలీం ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆంజినేయ స్వామి గుడి వీధిలో పెద్దఎత్తున బాణా సంచాకాల్చిపూలవర్షం కురిపిస్తూ,శాలువా,పుష్పగుచ్ఛంతో ఆత్మీయ స్వాగతం పలికారు. అలాగే వారి ఇంటిలో కొంత సమయం స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు,వార్డువాలంటీర్లతోపరిచయ కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం తేనేటీ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం సరైన వ్యక్తిని నియమించిందని,త్వరలో జరిగే ఎన్నికల్లో నిస్సార్ అహ్మదును అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇంచార్జుగా నిస్సార్ అహ్మదును నియమించి నందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలోషమిమ్,ఓబులేసు,రమణ,నూర్,నవాజ్,తాలే సుబ్రహ్మణ్యం, తాహిర్, జావీద్,జిలానీ,చంద్ర షఫీ,కరీముల్లాలతోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

### టీడీపీ మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు టిడిపి నేత జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు. మండల పరిధిలోని పాలకొండ్రాయుడి పల్లె గ్రామంలో ఆది వారం సంక్రాంతి పండగ సందర్భంగా బొగ్గుడివారి పల్లి పంచాయతీలోని దుర్గమ్మ కాలనీ, నేకనాపురం ఎస్సీ కాలనీ, మండలం లోని 21మంది వీఆర్ఏలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న స్థాయి నుండి కష్టాలు, తెలిసిన వ్యక్తిగా పేదలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. ఈ ఏడాది 500 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే దేవుడు దయతో ముమ్మందు ఎక్కువ మంది పేదలకు ఇలాంటి సంక్రాంతి కానుకలు ప్రతి ఏడాది అందిస్తూ ఉంటానన్నారు. ఈ సంద ర్భంగా ఆయా గ్రామాల మహిళలు పెరిగిన ధరలతోనిత్యావసరవస్తువులు కొనలేని స్థితిలో ఉన్న తమకు కుప్పాల వెంకట సుబ్బయ్య నిత్యావసరసరుకులుపంపిణీ చేయడం హర్షణీయ మన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ పల్లె సుబ్బరా యుడు, వార్డ్ నెంబర్ఎద్దులశ్రీనివాసులు, చిన్న వెంకట సుబ్బయ్య,కుప్పాలకొండయ్య, సుధా వెంకట కృష్ణ,మాజీసర్పంచ్గంపలకొండయ్య, పులిరమేష్,గాలి పాలకొండయ్య, తదితరులు గ్రామ మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522




అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం మదన మోహనపురం గ్రామపంచాయతీ చింతకాయలపల్లి గ్రౌండ్ నందు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చుక్క వెంకటయ్య ముదిరాజ్ ,చుక్కా వెంకటేశ్వరయ్య ముదిరాజ్,చుక్క యానాది ముదిరాజ్(సర్పంచి) ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లు చుక్కా రమణయ్య చింతకాయల ఉపేంద్ర కడప చిన్ని కృష్ణ బోయినబోయిన హరిబాబు చింతకాయల వెంకటేష్ మరియు చింతకాయ పల్లి యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చెన్నముక్కపల్లెలో పేదలకు దుస్తులు పంపిణీ



అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా రాయచోటి మండలంలోని చెన్నముక్కపల్లె గ్రామంలో ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,సర్పంచ్ మమత లు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం ఆయన స్వగృహంలో గ్రామంలోని 100 మంది మహిళలకు చీరలు,100 మంది పురుషులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తులకు బట్టలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఆలోచోనతో, ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ రోజు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నముక్కపల్లెలో 1,2 పంచాయతీ కార్యదర్శులు రామచంద్ర,పవన్,చిన్నప్ప రెడ్డి,ఉదయ్, అప్పా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి పల్లెలో మహిళలకు ముగ్గుల పోటీలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లెలో ఆదివారం సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా గ్రామ పెద్దలు యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ,సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువతీ, మహిళలకూ ముగ్గుల పోటీలు జరిపారు. మహిళలు ఎంతో ఆసక్తితోఉత్సాహంతో ముగ్గుల పోటీలలో పాల్గొని ఎంతో ఆసక్తికరంగా గ్రామ ప్రజలందరూ మహిళలు వేసిన ముగ్గులను తిలకిస్తూ ఆనంద ఉత్సవాలతో యువత కేరింతలు వేస్తూ పోటీలలో పాల్గొన్నారు. చిత్రాలను గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి పండుగ వాతావరణం లో ముగ్గుల పోటీలలో మహిళలు యువతులు కాకుండా పురుషులు కూడా ఎంతో ఆసక్తితో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు ప్రత్యేకంగా పోటీలలోఎంపికైన ముగ్గులను వేసిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేయనున్నామని తెలిపారుఈకార్యక్రమంలోచెన్నారెడ్డిపల్లె,పిట్టిగుంట,పెండ్లిమర్రి, ఓబులాపురం గ్రామాల ప్రజలు పలువురు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# వైభవంగా గోదా శ్రీ కృష్ణ కళ్యాణోత్సవం

– పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తాదులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పసిడిపురి వైష్ణవాలయాల వేదికగా గోదా శ్రీ కృష్ణ కళ్యాణోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తాదులు గోవింద నామ స్మరణతో స్వామి వారిని సేవించుకున్నారు. ధనుర్మాస పూజాకార్యక్రమాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని పలు ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహిచారు. బొల్లవరంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి, శ్రీకృష్ణుని కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరునికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవి, శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తులను సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు.కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకరరెడ్డి, ఈఓ జగన్మోహన్రెడ్డి, వైసీపీ నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి,భక్తులుపాల్గొన్నారు. స్థానిక పాత మార్కెట్లోనిశ్రీ లలితాదేవి,రతనాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో లలితాదేవి, శ్రీదేవిభూదేవి సమేత రతనాలవేంకటేశ్వరాస్వామికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. తిరుప్పావైపాశురాలనుపఠించారు. తెలుగు పండితుడుఅందలంమద్దిలేటయ్య పురాణ పఠనం చేశారు. గోదారంగనాయకుల స్వామివారికి విశేష పూజలు చేసి సుముహూర్తంలో కల్యాణోత్సవాన్ని భక్తజనులు తిలకిస్తుండగా వైభంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. రుక్మిణిపాండురంగస్వామి ఆలయంలో రుక్మిణిపాండురంగస్వామికికళ్యానోత్సవంకమనీయంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సూర్య 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూవినూత్న వార్త కథనాలతో పత్రిక విలువలు కాపాడుతున్న సూర్యదినపత్రికనుప్రతిఒక్కరూ ఆదరించాలని సూచించారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు ఆయన ప్రజలకు పత్రిక సిబ్బందికి తెలిపారు.



## ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ముస్లిం, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని జిల్లా మైనార్టీ సంక్షేమ మానిటరింగ్ కమిటీ సభ్యులు పి. మహమ్మద్ మాలిక్ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి 15 పాయింట్ల జిల్లా అభివృద్ధి స్థాయి కమిటీలో ముస్లిం కమ్యూనిటీ తరుపున బి. కొత్తకోట నగర పంచాయతీ కి చెందిన సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్, అన్నమయ్య జిల్లా వైస్సార్సీపీ మాజీ ఉపాధ్యక్షులు పి. మహమ్మద్ మాలిక్, ఎన్జీవో మెంబెర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహారిస్తున్న కమిటీ సమావేశంలో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం,అభివృద్ధి, వారి సమస్యలపై చర్చిస్తామన్నారు. అలాగే మైనారిటీలఅభివృద్ధికోసంతనవంతు కృషి చేస్తానని, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల సమస్యలుతమదృష్టికితేవాలని,వాటినిప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికిచర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కమిటీలో తనకి అవకాశం కల్పించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఎంపీ పి. వి. మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన జీవోలను భోగిమంటల్లో తగలబెట్టిన అంగన్వాడీలు



జీవోలను భోగి మంటల్లో తగలబెడుతున్న అంగన్వాడీలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వము విధుల్లో చేరాలని ఇచ్చిన జీవోలను ఆదివారం సంక్రాంతి పండగ సందర్భంగా భోగిమంటల్లో జీవోలను కాల్చివేశారు. ఈ సందర్భంగా నిరవదిక సమ్మె 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ విధుల్లో చేరాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసిన కనీసం అంగన్వాడీల సమస్యలు పరిష్కారంలో ఎందుకు వెనుకంజ వేస్తుందని పేర్కొన్నారు. ఏది ఏమైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు ఆపమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ప్రభావతి, సెక్టార్ లీడర్లు లక్ష్మి దేవి, నాగమణి, నాగవేణి, శిరీష ,ఎరగమ్మా శ్రీవాణి రుక్మిణి మూడు మండలాల అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు

## నేడు ఎర్రాతి వారి పల్లిలో దర్శనం ఇవ్వనున్న కేరళ అయ్యప్ప స్వామి దీపం



**పీలేరు మేజర్‌న్యూస్ :** పుంగునూరు నియోజకవర్గం సదుం మండలం ఎర్రాతి వారి పల్లి లో బురుజు కొండపై శాసనసభ్యుడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ సొంత నిధులతో 15 సంవత్సరాల మునుపు నిర్మి ంచిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణాన్నిదేదీప్య మానంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు నేటి సాయంకాలం సుమారు 6 గంటలకు కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయం నుండి వెలుగు దీపం కనిపిస్తుంది. నేటితో అయ్యప్ప స్వామి మాల వేసిన భక్తులు తమ దీక్షల విరమిస్తారు. ఆలయం మెటుకులపై కర్పూరం గడ్డలు పెట్టి దీపం చూసిన వెంటనే వెలిగిస్తారు. భక్తులు అందరూ ముక్తకంఠంతో స్వామియే శరణమ య్యప్పఅనే నామ స్మరణంతో భక్తులు భక్తి శ్రద్ధతో పరవశించిపోతారు. ఎర్రాతి వారి పల్లిలోకేరళ సాంప్రదాయ పద్ధతిలో ఆలయ నిర్మాణం భక్తులకు కోనేటి స్నానం అన్నదానం జరిపిస్తారు. నేటి సాయంత్రం నాలుగు గంటలకు అయ్యప్ప స్వామికి చేయించిన బంగారు నగలను కుటుంబ సభ్యులతో కలిసి ఊరేగింపుగా వచ్చి నగలను అలంకరిస్తారు. ఈ దృశ్యాలను చూడటానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది భక్తులు పాల్గొంటారు.

## సిబిఐటి లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** చాపాడు మండలంలోని సిబిఐటిచైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ టెక్నాలజీ పల్లవోలు నందు విద్యార్థులచే సాంప్రదా య సాంస్కృతి ప్రదర్శనలుసంక్రాంతి సంబరాల కార్యక్రమాల్లో భాగంగా ముగ్గుల పోటీలు రంగోలి చెక్కభజన కోలాటం గాలిపటాలు ఎగరవేయడం సాంప్రదాయ దుస్తుల అలంకరణ ఉట్టి కొట్టడం గోలీలాట బొంగరాలు ఉత్తమ స్టాల్స్ చెక్కభజన కోలాటం హరిదాసుల కీర్తనలు పూర్వపు వైభవంగా వెలిగిన ఆచార వ్యవహారాలను కళ్ళకు కట్టినట్టు విద్యార్థులు ఎంతగానో తీర్చిదిద్దడం జరిగింది. ఆనాటి పల్లెటూరు ప్రాంతాల్లో ఉండేటువంటి గుడిసెలు పచ్చని పైర్లు పంట పొలాలు రైతుల ఎడ్ల బండ్లు ధాన్యాన్ని ఇంటికి చర్చే విధానం పంట పొలాల మధ్య చేదుడు బావులు ఇస్ రాయి కట్టెల పొయ్యి టెంకాయ పట్టలతో తాటి ఆకులతో పూరి గుడిసెల అందాలు నవధాన్యాలతో ముగ్గులు ఎడ్ల బండి పై కుటుంబంతో పంట పొలాలకు వెళ్తున్నట్లు చిత్రాలు భోగిమంటలతో సాంస్కృతిక కార్యక్రమాలతోకళాశాలబృందంసంక్రాంతి సంబరాలను అంబరాన్ని అంటించే విధంగా ఉండడం జరిగింది. రకరకాల వంటకాలతో క్యాంటీన్లు,భోజన సదు పాయం విద్యార్థి యొక్క తల్లిదండ్రుల కుటుంబాలు సంక్రాంతి సంబరాలను తమ పిల్లలతో ఈ విధంగా కళాశాలలో పంచుకోవడం ఎంతో సంతోషాన్ని అందించింది.











## రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు గెలవాలి

### సిబిఎన్ ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ షరీఫ్



**పీలేరు మేజర్ న్యూస్ :** రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు గెలవాలని గత పది సంవత్సరాలుగా అభివృద్ధి ఎక్కడ పడిన గొంగళి అక్కడే ఉందని చంద్ర బాబు నాయుడు ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ షరీఫ్ ఆదివారం తెలిపారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీ రాష్ట్రం తో పాటు తెలంగాణ అభివృద్ధి చేశారని అక్కడ లెక్కలేనన్ని ఐఐటీ సంస్థలు పరిశ్రమలను నెలకొల్పి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని ఒక దశలో అమెరికా అధ్యక్షున్ని హైదరాబాద్కు రప్పించిన ఘనత ఆయనకే దక్కిందని రాష్ట్ర విడిపోయిన తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్ర బాబు అమరావతి నిర్మాణనిమిత్తం విజయవాడ ప్రాంత రైతుల అనుమతితో సుమారు 30 వేల ఎకరాలు సేకరించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన తెలిపారు అనంతపురం జిల్లా లో కియా కార్లను ఉత్పత్తిని ఏర్పాటు చేశారని నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు చిన్న తరహా పెద్ద తరహా పరిశ్రమలను స్థాపనకు ఆర్థిక సహాయం చేశారని గ్రామాలలోని పేద బడుగు బలహీన వర్గాల వారు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం ద్వారా కూలిడబ్బులతో పాటు బియ్యం కూడా సరఫరా చేశారని అప్పట్లో గ్రామీణ ప్రాంతాలలో ని పేదల ఇండ్లలో గాదెల నిండా బియ్యం ఉండేదని తెలిపారు. రేషన్ కార్డుదా రులకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులను ప్రతినెల తక్కువ ధరకు సరఫరా చేశారని ముస్లింలకు రంజాన్ తోఫా హిందువులకు సంక్రాంతి పండుగ చంద్రన్న కానుక కింద ఉచితంగా సరుకులు పంపిణీ చేశారని వేరుశనగ రైతులకుగిట్టుబాటుధరలను కల్పించుటకు పీలేరులోని తిరుపతి రోడ్డులో 18 కోట్ల రూపాయ లతో నూనె ఉత్పత్తి కర్మాగారాన్ని నిర్మిం చాలని ముస్లింలు రాజకీయంగా ఎదగడానికి రెండు పర్యాయాలు పీలేరు నియోజక వర్గంలో పార్టీ టికెట్ ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దే నని మూడు నెలల తర్వాత జరిగే ఎన్నికలలో ఆయన ముఖ్యమంత్రి అవుతారని మహబూబ్ షరీఫ్ తెలిపారు.

## శిల్పారామంంలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శిల్పారామం నందు సంక్రాంతి సంబరాలలో భాగంగా మొదటి రోజు ఆదివారం ఉదయం మహిళలకు నెహ్రూ యువ కేంద్రం స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆటపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే సాయంత్రం ప్రభాకర్ విల్లాస్ వారి సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి అంజన, ద్వితీయ బహుమతి నాగలక్ష్మి, తృతీయ బహుమతి లోకిత విజేతలు గా నిలిచిన వీరికి అలాగే పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా అరుణ, గంగాదేవి, లావణ్య లు న్యాయ నిర్ణేతలు గా వ్యవహారించారు, బోగి పండుగ సందర్భంగా శిల్పారామం ఆవరణలో పరిపాలనాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహించారు. శ్రీ రాజా కళా నిలయం చిన్నారులచే సంక్రాంతి పండుగ జానపద మరియు సినీ పాటలకు నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించాయని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనూతన సంత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భం గా పుర ప్రజలు ఉదయం నుండే శిల్పారామంలో అశేష జనవాహిని,కుటుంబ సమేతంగా సందర్శించారు. బంధువు లతో వనభోజాలు ఏర్పాటు చేసుకుని వీక్షించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల పుర ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని చిన్నారులు చేస్తున్న నృత్యాలకు ప్రేక్షకుల చప్పట్ల తో శిల్పారామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకులు రాజా, ప్రభాకర్ విల్లాస్ ప్రభాకర్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది,ప్రజలుతదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలి

– బీసీలను మోసం చేసే రాజకీయ పార్టీలకు బుద్ధిచెబుతాం – బీసీహెచ్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ,నియోజకవర్గం ప్రజలకు ఆంధ్రప్రదేశ్ బీసీ హక్కుల పోరాట సమితి తరపున వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు అధికంగా వున్న మదనపల్లి నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ కూడ గుర్తించి స్థానం కల్పించలేదన్నారు.ఈ పరిస్థితుల్లో బీసీ హక్కుల పోరాట సమితి నేరుగా ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందని స్పష్టం చేశారు.ఉచిత పథకాలను ఎరగా చూపి మరెంతో కాలం బడుగు, బలహీన వర్గాలను మోసం చేయలేర న్నారు.బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం అవసరం ఉందని చాటుతూ అవగాహన సదస్సుల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాధికారం సాధిస్తేనే బడుగు,బలహీన వర్గాల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందన్నారు. ఇందులో భాగంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ,ఎమ్మెల్యేలతో పాటు భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లోను పోటీ చేయడానికి తమ అభ్యర్థులు ముందుంటారని స్పష్టం చేశారు.ఇందులో భాగంగా ఇది వరకే అన్ని ప్రజా సంఘాలు,బడుగు బలహీన దళిత సామజిక వర్గాలతో పాటు ఉద్యమ నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.తమతో సహకరించే పార్టీలకు తాము సహకారం అందిస్తామని,లేని పక్షంలో తమ అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల సంగ్రామంలో నిలువు తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులునాగినేని గోవిందు,ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి లక్ష్మన్న,నాయకులు వై.వి.శేఖర్ నాయుడు, కొత్తూరు చిన రెడ్డెప్ప, అమానుల్లా, రామకృష్ణ, నారా యణ స్వామి,చంద్రయ్య, నాగేంద్ర, మల్లికార్జున,ఖాదర్ వల్లి,వెంకటరమణ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గుదే మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ,ముగ్గుల పోటీలు ప్రారంభం



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మదనపల్లె రోడ్డు పాత విఆర్ టెక్నో స్కూల్ ఎదురుగా గుదే మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్న మెంట్ ను ఆదివారం ఆ సంస్థ చైర్మన్ గుది మారుతి కుమారుడు గుది మద్విత్ , దేవంద్రనాద్ రెడ్డి లు ప్రారం భించారు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. తమ సంస్థ యువత ఉత్సాహంగా ఉండేందుకుగాను సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరు గుతొందని వారన్నారు. ఈ క్రికెట్ టోర్న మెంట్లో అందరూ కలిసిమెలిసి సుమారు 42 టీముల వరకు పాల్గొని నాలుగు రోజులపాటు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. చివరలో విన్నర్స్ కు 5116లు తోపాటు షీల్డ్ లను అందజేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు సంస్థ సిబ్బంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మాథవరం కస్పా లో ముగ్గుల పోటీలు లలో ముఖ్య ఆతిథీగా హాజరైన గుది మారుతి ఫౌండేషన్ చేర్మేన్ సతీమణి గుది మౌనీషా తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని సమాజ సేవకులు గుది మారుతి పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు, యువ తులకు ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల అనంతరం విజేతలకు గుది మారుతి పౌండేషన్ చేర్మన్ గుది మారుతి సతిమణి గుది మౌనీషా బహుమతులు అంద చేశారు. ఈ సంథర్భంగా ఆమె మాట్లా డుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజలందరికి బోగి కనుమ శుభాకాంక్ష లు తెలియజేసారు, మాథవరం గ్రామాం లో మా గుదె మారుతి పౌండేషన్ తరపున రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాల చేయడమే కాకుండా ముగ్గుల పోటిలు నిర్వహించడం చాలా సంతోషంగా ఊంది అని ఆమె అన్నారు, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టతాము అని ఆమె అన్నారు, ఈ కార్యక్రమం లో నాగార్జున హుస్సేన్, కసినేని మహేంద్ర, సతీష్, నరేష్, సునీల్ రాయల్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# గంగు రా మలక్ష్మమ్మ, కల్లూరు సుబ్బారెడ్డిలను పరామర్శించిన రెడ్యం

మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్‌లను కోరిన రెడ్యం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని1). ఖాజీపేట మండలం, ముత్తులూరు పాడు గ్రామానికి చెందిన తెదేపా నేత గంగుల వెంకట్రామయ్య తల్లి గంగుల రామ లక్ష్మమ్మ అనారోగ్యంతో కడప నగరం లోని రిమ్స్ మెడికల్ ఐసీయూ చికిత్స పొందుతున్నారు.2). వల్లూరు మండలం, బాలుగారి పల్లె కు చెందిన కల్లూరు సుబ్బారెడ్డి కడప నగరం లోని రిమ్స్ లోని మెడికల్ ఐసీయూ లో చికిత్స పొందుతున్నారు.పై పేషెంట్స్ ను తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఆదివారం సాయంత్రం రిమ్స్ లో పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వారుత్వరితగతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షిం చారు .ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మల్లె ఓబయ్య యాదవ్,గంగులవెంకట్రామయ్య, లోడుగు రమేష్,గంగులరఘుపతిపాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి

– భూపేష్ రెడ్డిని గజమాలతో సత్కరించిన కాలనీవాసులు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండలం మోరగుడి ఎస్సీ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మొదటగా గ్రామానికి విచ్చేసిన భూపేష్ రెడ్డి కి గ్రామ నాయకులు శాలువాలు కప్పి గజ మాలలు వేసి బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను పొందుపరిచిన కరపత్రాలను పంచుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్స రాల వరకు కుటుంబం లో ఎంత మంది మహిళలలున్న ఒక్కొక్కరికి సంవత్సరానికి 18000 రూపాయలు ఇస్తారన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000రూపాయలు అందిస్తారన్నారు. ప్రతి రైతుకు ఏటా 20000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లో ఫ్రీగా అందిస్తారన్నారు.స్త్రీలకుఉచితబస్సు ప్రయాణం కల్పించార న్నారు. పేదలను సంపన్నులు చేయడమే చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. రానున్న 2024 ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి రాష్టంలో తెలుగుదేశం పార్టీని, జమ్మల మడుగులో తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి గ మోరగుడి గ్రామ –కాలనీ నాయకులు ఇమ్మానియల్, చెన్నయ్య, కిషోర్, చెంద్రా యుడు, ప్రసాద్, అనిల్, అశోక్, కుమార్, ప్రసాద్, మోరగుడి గ్రామ నాయకులు వెంకట్రామి రెడ్డి బాలిరెడ్డి, సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి, మాబాషా మరియు మోరగుడి గ్రామ యూత్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవగుడి కుటుంబం అభిమానులు పాల్గొన్నారు.



# భోగిమంటలతో నిరసన తెలిపిన అంగన్వాడీలు



భోగి మంటల్లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవులను కాల్చివేస్తున్న అంగన్వాడీలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : భోగి మంటలతో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు నిరసన తెలిపి రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని విడనాడాలని అంగన్వాడి హెల్పర్స్ అండ్ యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవిలు అన్నారు. జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా ఆదివారం ఉదయం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో భోగి మంటలతో అంగన్వాడీలు నిరసన తెలిపారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వీకర్ని విడనాడి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అన్నారు సమస్యలు పరిష్కారం కాకపోతే ఎన్ని రోజులైనా సమ్మె చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులకు భాగ్యమ్మ,లక్ష్మీదేవి, కులాయమ్మ, నరసమ్మ, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, సిపిఐ కార్యదర్శి ప్రసాద్, అంగన్వాడీలు పాల్గొన్నారు.



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ.పేతురు., పరిశుద్ధ.పౌలు (ఎస్.పి.జి) సి.ఎస్.ఐ. పట్టణ దేవాలయమును అంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్ఆర్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి కారు రవి కుమార్ సందర్శించారు. దేవాలయ చరిత్రను గురువు వివరించారు.ఈ సందర్భంగా కారు రవికుమార్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెవ.సంజయ్ మధు,రెవ.సంతోష్ ప్రసన్నరావు,రెవ.శా మ్యూల్,రెవ. రాజేంద్ర,రెవ.డా.ఏసురత్నం,బేబీ సరోజ,రవి క్రిస్తుదారి,సాల్మన్,దయా మూర్తి,మోజెస్,రవి, రత్నసుభాషిని, సంధ్యారాణి, విజయజ్యోతి, సలోమి,నాగరాణి, స్వరూప, మనీరావు,స్వామిపాదం,సంగీతరావు,రాజు,కె.జె.ప్రవీణ్(చిన్ను),డేవిడ్,ప్రసన్న,ప్రవీణ్ కమిటీ సభ్యులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
15 జనవరి 2024

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు

**– అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు– ముఖ్యఅతిథి మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర**

**– హిందువులంతా సంఘటితం కావాలివక్త ఆర్ఎస్ఎస్ జిల్లా సేవ ప్రముఖు సెట్టెం చెన్నయ్య**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులోని నంద్యాల రోడ్‌లో ఉన్నటువంటి కోదండ రామస్వామి దేవాలయం ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర హాజరు కావడం జరిగింది. వచ్చినటువంటి హిందూ సోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా సేవ ప్రముఖు సెట్టెం చెన్నయ్య మాట్లాడుతూవ్యక్తి నిర్మాణం కోసం పండుగలకు సంక్రాంతి ఉత్సవం పేరుతో మనందరం కలిసామని మన పండుగలు దేవునికి ప్రతీకలుగా ఉన్నాయి దేని ఆధారంగా పండగలు చేసుకుంటున్నాం పండుగ శాస్త్రీయత ఉందా లేదా భారతదేశంలో ఉండే పండుగలు అన్నిటిని గమనించండి ఇక్కడ హిందూ సమాజం చేసుకునే పండగలను గమనించండి హిందువుల ప్రతి పండగ ప్రకృతితో ముడిపడి ఉంది. ప్రకృతిలో ఉండే పంచభూతాలతో ముడిపడి ఉంది ప్రతి పండుగ శాస్త్రీయత ఉంది ఏ పండుకోనైనా తీసుకోండి అన్ని పండుగలు ఆయా సందర్భాలను బట్టి శాస్త్రీయత అంటే ఒక సైంటిఫిక్ కూడా ఒక సైంటిస్ట్ కూడా అవసరం వస్తుంది. అందులో ప్రధానమైన పండుగ రాష్ట్రీయ స్వయంసేవ సంఘ ఆర్ఎస్ఎస్ ఆరు పండుగ జరుపుతుంది. హిందూ సామ్రాజ్యదినోత్సవం చత్రపతి శివాజీ పట్టాభిషేకం చేసిన రోజు, గురుపూజోత్సవం, రక్షాబంధన్ ,విజయదశమి, సంక్రాంతి ,ఉగాది,గురు పూజోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. ప్రతి పండుగలో కూడా మార్పు ఉంటుంది అలాంటి మార్పు సంక్రాంతి రోజులు మనకు కలిగింది. ఎందుకంటే సూర్యభగవానుడు ప్రతి రాశిలోనూ ప్రవేశిస్తుంటారు. అందుకే 12 రాశులు ఉంటే 12 సంక్రాంతి ఎందుకు ఒక విశిష్ట స్థానాన్ని ఇచ్చాం మకర సంక్రాంతి అనేది సూర్యుడి ఇంతవరకు వెలుతురు తక్కువగా ఉంటుంది మకర సంక్రాంతి నుండి సూర్యుని కాంతి పెరుగుతుందని పాత పద్ధతులు వీడి కొత్తదనంలోకి స్వాగతం పలికే పండుగ సంక్రాంతి పండుగ అని తెలిపారు. అయోధ్య రామ మందిరం మన దేశానికి ఒక గర్వ కారణం నా భారతదేశం ఇంత ఘన కీర్తి చెందిన భారతదేశం కేవలం వందల వేల సంఖ్యలో వచ్చిన పరాయి వాళ్ళ కింద దాసోహం అయింది. దీనికి కారణం ఏమిటి అని వెతికే పనిలో పడ్డారు ఒక సంఘటన శక్తిని తయారు అయింది ఆర్ఎస్ఎస్ ను విస్తరించ గలిగాడు. ఆ రోజుల్లో ప్రయాణ సౌకర్యాలు లేదు ప్రతి ఊరికి తీసుకెళ్లి శాఖలు నడిపి ఈరోజు సంస్థలకు ఈ స్థితికి ఎంత స్థాయికి ఎదిగిందో మరి సంఘం ఏం చేస్తుంది ఈరోజు? హిందూ సగం చైతన్యం చేయడానికి ఒక ఆర్ఎస్ఎస్ ఉంది చాలా సంఘాలు ఉన్నాయి చాలా మతాలు ఉన్నాయి చాలా శక్తి పీఠాలు ఉన్నాయి ఇవన్నీ మనం ఆలోచించుకోవాలి ఎవరు వేటి కోసం పనిచేస్తున్నారు అన్నది హిందువులు గమనించాలిహిందూ సమాజం సంఘటన కాకపోవడానికి ఐక్యత లేకపోవడం ఈ దేశాన్ని పరాయిదేశస్థులువేల సంవత్సరాల నుంచి దాడులు చేయడానికి ప్రధాన కారకులు ఎవరు హిందువులు ఇదిమనంమర్చిపోయాంఈరోజు బయటికి వస్తున్న నేను హిందువు అని చెప్పుకోవడానికి కూడా ఆ పేరు బయటకు చెప్పాలని కూడా వాళ్ళలో ఎందుకో తెలియదు అది నామూషీగా ఒకసారి సంఘం యొక్క ఆవిర్భావం దేనికి ఏర్పడిందని తెలుసుకుందాం అనాదిగా కొన్ని వేల సంవత్సరాలు నుండి లక్షల సంవత్స రాలు నుండి భారతదేశం సకల సంపదలతోటి ప్రపంచానికి ఆధ్యాత్మిక పంచిన దేశం ప్రపంచానికి వేదాలను తొలి గ్రంథాలుగా ప్రపంచానికి జ్ఞాన మిచ్చిన పెట్టిన భారతదేశంలో మనలో మాణి క్యాలు రత్నాలు వజ్ర వైడూర్యాలు సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలంలో వీధి వీధిలో రత్న వైడూర్యాలు రాశులుగా పోసుకుని అమ్ముకునేవారు ఈ విషయాలు మనకు అర్థం కావాలి. ప్రపంచ దేశాలు ఏవైనా గమనించండి ప్రపంచంలో అనేక దేశాలు కేవలం వందల సంవత్సరాల జరిగితే ఆ దేశం మొత్తం నాగరికత స్వరూపాలే లేకుండా పోయాయి. అందులో ఎన్నెన్నో ప్రసిద్ధిగాంచిన నాగరికతలను కూడా కలిసిపోయాయి అంటే అది భారతదేశం అయినప్పటికీ కూడా మన యొక్క సంస్కృతి హిందూ సమాజం ఏది ఏ శక్తి ఉంది దీనివల్ల కేవలం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు ఇంకా కాలేదు పూర్తిగా మరి గతంలో ఏ శక్తుల్లో ఈ యొక్క సంస్కృతిని అడ్డుకున్నాయి ఈ ధర్మాన్ని కాకపోకుండా సాక్షాత్తు భగవంతుడు జన్మించిన తిరిగారిన దేశం భారతదేశం అంతా కూడా భారత దేశంలో అందుకే మనకు ఇన్ని రకాల పండుగలు అలాగే కోలాటం రకరకాల విషయాలు మనం తీసుకున్నట్లయితే ఇవన్నీ కూడా హిందూ సమాజాన్ని నిలబెట్టగలిగా ఇన్ని రోజులు హిందూ సమాజం అనేక రూపాల్లో కలపగలిగింది అందుకే ఇన్ని సంవత్సరాలు అయినా కూడా అనేక దాడులు జరిగినా కూడా ఈ హిందూ సమాజం ఇంకా నిలిచి ఉంది దాడి చేసి ఈ భారత దేశంలో ఉండే సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని ఇక్కడ ఉండే దేవాలయం తల్లిగా భావించే గోమాతను చంపి ఆ యొక్క రక్తాన్ని దేవాలయాలు చల్లడం అక్కడ ఉండే విగ్రహాలను మరి హిందూ సమాజం బలంగా స్వతంత్ర పోరాటంలో అనేకమంది స్వాతంత్రం కోసంపోరాడుతున్నారు. ఇదంతా మనం గమనిస్తూనే ఉండాలి మన అన్న వాళ్ళను మనం మనమే తుంగలోకి ఒక్కకూడదు అని తెలిపారు ఈ కార్యక్రమంలోప్రముఖపారిశ్రామికవేత్త మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు కండ కార్యవాహ పాశం అనిల్ ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు హిందూ బంధువులు పాల్గొనడం జరిగింది.



# రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి తీవ్ర గాయాలు...

**– గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరం...**



**మదనపల్లి, మేజర్‌న్యూస్ :**మదనపల్లి, కురబలకోట మండలాల్లో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం జరిగిన మూడు వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు తీవ్రంగా గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్ఐల కథనం ఇలా ఉంది.మదనపల్లె మండలం ఆరోగ్యవరానికి చెందిన తాత మనవరాలు గాబ్రియల్ జాన్(72) తన మనవరాలు అశ్వని(28)ని ఆర్టీసీ బస్టాండులో వదలడానికి బైకుపై మదనపల్లెకు బయలుదేరారు. స్కూటర్ బాలాజీనగర్ వద్దకు రాగానే వెనకనే వస్తున్న ప్రయివేట్ శ్రీవారిబస్సు వీరిని ఢీకొట్టింది. ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. 108లో జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. మరో ఘటన కురబలకోట మండలం అంగళ్లులో శనివారం రాత్రి జరిగింది. వివరాలు.. తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ జల్లావాండ్లపల్లికి చెందిన హరిప్రసాద్(22), సొంత పనిమీద బైకుపై మదనపల్లెకు బయలుదేరాడు. అంగళ్లు సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.అలాగే కుక్క అడ్డొచ్చి బైకు అదుపుతప్పి పడడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన కురబలకోట మండలంలో ఆదివారం జరిగింది. గుర్రంకొండకు చెందిన షఫీ(19) సొంత పని మీద బైకుపై మదనపల్లెకు వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో కురబలకోట మండలం సర్కారుతోపు వద్దకు రాగానే కుక్క అడ్డొచ్చి అదుపుతప్పి పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక రాగిమకులపల్లికి చెందిన సురేష్ 40ని, నెమలి నగర్ వడ్డిపల్లి కి చెందిన రెడ్డి శేఖర్ బైకు ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. పై ఘటనలపై ఆయా పోలీస్ స్టేషన్ ఎస్ఐలకి చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# సీఎం జగన్ నివాసంలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**
గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి, మండల సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి దంపతులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు పాల్గొన్నారు. తొలుత భోగి మంటలు వెలిగించి వేడుకలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం గంగిరెద్దులకు సీఎం దంపతులు సారె సమర్పించి.. గోపూజ నిర్వహించారు. ఆ తర్వాత వేదపండితులు వారికి ఆశీర్వచనాలు అందిం చారు. సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ భోగి పండుగ వేడుకల్లో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నాయి అన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా భోగి సంబరాలు

**– హాజరైన కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు.భోగి మంట వేసి హిందూ మత విశ్వాసాల ప్రకారం,సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అని ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు భోగి పండుగను జరుపుకుంటారని కరెస్పాండంట్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి పేర్కొన్నారు.ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారన్న విషయం మనందరికీ తెలిసిందేనని,ఈ సందర్భంగా విద్యార్థుకు మరియు వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.మన పూర్వీకులు అందించిన సాంప్రదాయాలను మనం కొనసాగించాలని,పర్వదినాలు భారతీయ సంస్కృతికి అద్దం పడతాయని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ మాధవరాయునికి ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి ఉత్సవాలు

**భూదేవి శ్రీదేవి సమేతుడై ప్రజలకు దర్శనమిస్తున్న మాధవరాయుడు**



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులో వెలసిన శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి దేవాలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా విశేష పూజలు అందుకున్న మాధవ రాయునికి ధనుర్మాసం ముగింపు సందర్భంగా సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మీ మాధవ రాయుడు భోగి పండుగ సందర్భంగా వేకువజాము నుండి విశేష పూజలు అందుకున్నారు. మాధవ రాయుని దర్శనానికి ప్రజలు విరివిగా పాల్గొన్నారు. మాధవ రాయుడు శేషతల్పము పైన పవళిస్తూ శ్రీదేవి భూదేవి సమేతుడై ప్రజలకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం మైదుకూరు మాధవరాయ స్వామి ఆలయం ఉన్న పాత ఊరులో భూదేవి శ్రీదేవి సమేతుడై ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు తమ ఇంటివద్దకువచ్చిన మాధవరాయానికి భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరం అర్పించి మాధవరాయునిదీవెనలుపొందారు.ఆలయచైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, ఎండోమెంట్ అధికారులు సభ్యులు శ్రీధర్,వెంకటసుబ్బయ్య మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.



# నాటు సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

**నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:** నిమ్మనపల్లిలో నాటు సారా విక్రయిస్తున్న మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కందూరు రోడ్డులోని పెద్ద మాదిగపల్లెకు చెందిన రమణ భార్య అలివేలమ్మస్థానికులకునాటుసారావిక్రయిస్తుట్లుసమాచారంఅందిందన్నారు. వెంటనేసిబ్బందితోవెళ్లి అలివేలమ్మ ఇంట్లో సోదాలు నిర్వహించి, 12లీటర్ల నాటు సారాసీజ్‌చేసికేసునమోదుఅనంతరంఆమెనుఅరెస్టుచేశామని ఎస్ఐ తెలిపారు.

# సాంప్రదాయ పద్ధతిలో భోగి పండుగ



**పులివెందుల మేజర్ న్యూస్:**తెలుగు ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన సంక్రాంతి పండుగ జరుపుకుంటారు గొబ్బెమ్మలు భోగి మంటలు గంగిరెద్దులు పిండి వంటలు హరిదాసు కీర్తనలు రథం ముగ్గులు కోడిపందాలు ఇలా సంక్రాంతి వచ్చిందంటే ఆ సందడి వేరు ఈ పండుగ తొలి రోజున భోగిగా పిలుస్తారు రెండవ రోజు మకర సంక్రాంతి పండుగగా మూడవరోజు కనుమగా నాలుగవ రోజు ముక్కనుమ గా పిలుస్తూ ఘనంగా పండుగ జరుపుతుందని వాటిలో భాగంగా 14వ తేదీ భోగి పండుగను పురస్కరించుకొని గ్రామాలలో, పట్టణాలలో పాత సాంప్రదాయ పద్ధతిలో పిల్లలకు ఉదయాన్నే ఉదయాన్నే నీటిలో రేగిపళ్ళు పోసి స్నానాలు చేయించి, చక్కగా ముస్తాబు చేసి ఇంటిలోని గడపపై కూర్చోబెట్టి రేగు పళ్ళు తలపై పోసి అక్షింతలు వేసి పిల్లలను తల్లిదండ్రులు దీవిస్తారు. అనాది కాలము నుండి ఈ సాంప్రదాయం వస్తూనే ఉంది కానీ కొన్నిచోట్ల ఈ సాంప్రదాయాలు కనుమరు పోయి పోతున్నాయి. కానీ కొంతమంది పెద్దల ఆచారాలను ఇప్పటికీ పాటిస్తూ ఉన్నారు.

# రెడ్డివారిపల్లె కోడి పందాలు స్థావరాలుపై పోలీసులు దాడులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో రెడ్డివారిపల్లె సమీపాన పరిసర ప్రాంతాలలో కోడి పందాలు స్థావరాలుపై ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో దాడి నిర్వహించారు. ఈ దాడులలో కొంతమంది పారిపోగా వారిలో, ఆరుగురు వ్యక్తులతో పాటు మూడు కోళ్ళు, రెండు కత్తులు,16వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీసుస్టేషన్ కు తరలించి,కేసు నమోదు చేశారు. అలాగే ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి, కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జనసేన నాయకుడు

**నందలూరు, మేజర్న్యూస్:**ఉమ్మడి కడప జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో రబ్బర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు గారి సహకారంతో నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ విజేతలకు ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా 10,000 రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు గారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ మరియు కమిటీ సభ్యులు మనీ, కాశి, వెంకటేష్,ఎం సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, శివ, భార్గవ్, సుబ్రహ్మణ్యం, షంషీర్, వై సుబ్రహ్మణ్యం, సుబ్బు, అస్లాం, తల్మా,నవీన్, శివ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.







# చిన్న సింగన పల్లెలో ఘనంగా గజ పూజ మహోత్సవం

**- శ్రీ అయోధ్య రామయ్య మహిళా కోలాట బృందం**

**దువ్వూరు,మేజర్ న్యూస్ :**దువ్వూరు మండలం లోని చిన్న సింగన పల్లె గ్రామంలో గజ పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీఅయోధ్య రామయ్య మహిళా కోలాట బృందం చిన్న సింగన పల్లె గ్రామం నందు గజపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గత 100 రోజుల నుండి కోలాటం ను గురువు ఏ. రామచంద్రుడు,నాగార్జున ల ఆధ్వర్యంలో మహిళలకు కోలాటం నేర్పించారు. గ్రామంలో శ్రీఅయోధ్య రామయ్య మహిళా కోలాట బృందం వారు దాదాపు 34 మంది పిల్లలు, మహిళలకు కోలాటం నేర్పించ డం జరిగిందని వీరికి కోలాటం లో పూర్తిస్థాయి గా నైపుణ్యం తీసుక రావడం జరిగిందని గురువు రామచంద్రుడు వివరిం చారు ఆదివారం రాత్రి పూజ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని స్థానాల్లో ముందంజలో ఉన్నారన్నారు, కళా నై పుణ్యంలో స్త్రీలు, పురుషుల కన్నా తక్కువ ఏమి కాదని, ఈ కళలకు నిదర్శమని ఆయన కొనియాడారు. ఈ కోలాటం పండుగ వాతావరణంలానిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించటానికి గ్రామస్తులే కాకుండా మండలవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.